జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
NIZAMABAD EDITION
నిజామాబాద్ శనివారం 20 జూన్ 2026 సంపుటి : 16 సంచిక : 137 పేజీలు : 8 వెల : 1/- RNI No. TELTEL/2010/35558
శ్రీ పరాభవ నామ సంవత్సరం అధిక జ్యేష్ఠ మాసం గ్రీష్మ ఋతువు ఉత్తరాయణం ప్రదోష వ్రతం సూర్యోదయం : 5.25, సూర్యాస్తమయం 6.28, చంద్రోదయం చంద్రాస్తమయం 3.20-3.38 బహుళ ద్వాదశి సా. 4.11 వరకు తదుపరి త్రయోదశి నక్షత్రం యోగం అతిగండ రా. 7.25 వరకు తదుపరి సుకర్మ భరణి రా. 1.51 వరకు తదుపరి కృత్తిక కరణం తైతుల సా.4.11 వరకు తదుపరి గరజి రా.3.06 వరకు తదుపరి వణజి
Published from : NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

# రైతులను బిజెపి, బిఆర్ఎస్ తప్పుదోవ పట్టిస్తున్నాయి



అక్రమ రవాణాను అరికట్టేందుకే యూరియా యాప్ సమస్యలు తెలుసుకునేందుకు.. రైతుల వద్దకే ఎమ్మెల్యే

రైతులను కష్టపెట్టే పని కాంగ్రెస్ చెయ్యదు .. కేంద్రం విధించే పరిమితులతో యూరియా కొరత

రాష్ట్రానికి రావాల్సిన కోటా యూరియా కేంద్రం ఇవ్వట్లేదు

రైతులను బీజేపీ, బిఆర్ఎస్ తప్పుదోవ పట్టిస్తూ.. రోడ్లపైకి తెస్తున్నారు

కేంద్రం ఇస్తలేదు.. ఉన్న నిల్వలను పొదుపుగా వాడేందుకు ప్రభుత్వం యత్నం

# కామారెడ్డి జిల్లాలో 70 గ్రామాలలో సమగ్ర రీ-సర్వే నిర్వహణకు నోటిఫికేషన్ జారీ



తెలంగాణ ప్రభుత్వ ప్రధాన భూ పరిపాలన కమిషనర్ (సీసీఎల్ఏ) రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి లోకేష్ కుమార్ శు క్రవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న సమగ్ర రీ-సర్వే కార్యక్రమం పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో అన్ని జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా సర్వే భూ రికార్డుల అధికారులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో భూ రికార్డుల ఆధునీకరణ, సరిహద్దుల నిర్ధారణ, రీ-సర్వే ప్రక్రియలో అనుసరించాల్సిన విధివిధానాలపై సమగ్రంగా చర్చించారు. జిల్లాల్లో ప్రతిపాదిత గ్రామాల రీ-సర్వే కార్యక్రమాన్ని పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని లోకేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు పూర్తి అవగాహన కల్పించి, అభ్యంతరాలు, క్లెయిమ్‌లను నిబంధనల మేరకు పరిశీలించి పరిష్కరించాలని సూచించారు.

# క్యాసంపల్లి అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం






## మోగిన బడిగంట ప్రహరీ గోడతో
# విద్యార్థులకు చింత

భూంపల్లి జెడ్పీ హైస్కూల్‌కు మరోసారి నిరాశ..!

ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు మంజూరు చేయకపోవడంపై గ్రామస్తుల ఆగ్రహం





# కోటాల్‌పల్లి గ్రామంలో ప్రభుత్వ సంక్షేమ, విద్యా కార్యక్రమాలు

ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గుల కార్యక్రమం
అంగన్వాడీలో అక్షరాభ్యాసం
చిన్నారులకు స్కూల్ యూనిఫాంల పంపిణీ
ప్రభుత్వ పథకాల అమలుకు ప్రజల సహకారం అవసరం
విద్యతోనే గ్రామాభివృద్ధి సాధ్యమని ప్రజాప్రతినిధుల పిలుపు

**కామారెడ్డి, రూరల్ జూన్ 19 (ప్రజా జ్యోతి):** కామారెడ్డి మండలంలోని కోటాల్‌పల్లి గ్రామంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, విద్యాభివృద్ధి, చిన్నారుల సంక్షేమానికి సంబంధించిన పలు కార్యక్రమాలను గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఎంపికైన లబ్ధిదారుల ఇళ్ల వద్ద ముగ్గులు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించి, ప్రభుత్వం అందిస్తున్న స్కూల్ యూనిఫాంలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలు గ్రామంలో పండుగ వాతావరణాన్ని తలపించగా, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆకుల శ్యామ్ కుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హులైన కుటుంబానికి చేరేలా గ్రామ పంచాయతీ కృషి చేస్తోందని తెలిపారు. ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం ద్వారా పేద కుటుంబాలకు సొంత ఇంటి కల నెరవేరుతుందని, లబ్ధిదారులు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలతో పాటు విద్యాభివృద్ధికి కూడా అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించి, వారి విద్యాభ్యాసానికి శుభారంభం పలికారు. చిన్ననాటి నుంచే పిల్లల్లో చదువుపై ఆసక్తిని పెంపొందించడం ద్వారా వారి భవిష్యత్తు బంగారు బాటలో సాగుతుందని ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. విద్యతో పాటు నైతిక విలువలు, క్రమశిక్షణ, పరిశుభ్రత వంటి అంశాలను కూడా పిల్లలకు అలవర్చాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అందిస్తున్న స్కూల్ యూనిఫాంలను చిన్నారులకు పంపిణీ చేశారు. యూనిఫాంలు అందుకున్న చిన్నారులు ఆనందం వ్యక్తం చేయగా, తల్లిదండ్రులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో అందుతున్న సౌకర్యాలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని, పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలలకు పంపించాలని కోరారు. ఉప సర్పంచ్ గోపాల్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని తెలిపారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా అమలయ్యేలా గ్రామ పంచాయతీ కట్టుబడి ఉందని చెప్పారు.
పంచాయతీ కార్యదర్శి దేవలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకం అర్హులైన లబ్ధిదారులకు చేరేలా అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. గ్రామ పాలన అధికారి ఆశోక్ మాట్లాడుతూ ప్రజల సహకారంతో గ్రామాభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగవంతంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.
అంగన్వాడీ టీచర్ సురేఖ మాట్లాడుతూ చిన్నారుల మానసిక, శారీరక వికాసానికి అంగన్వాడీ కేంద్రాలు ఎంతో దోహదపడుతున్నాయని తెలిపారు. పిల్లలకు పోషకాహారం,





ప్రాథమిక విద్య, ఆరోగ్య అవగాహన కల్పించడంలో అంగన్వాడీల పాత్ర కీలకమని చెప్పారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గంగయ్య, బాలయ్య, రమేశ్, వార్డు సభ్యురాళు గీత, లత, పంచాయతీ కార్యదర్శి దేవలక్ష్మి, గ్రామ పాలన అధికారి ఆశోక్, అంగన్వాడీ టీచర్ సురేఖ, వీఓ అధ్యక్షురాలు లావణ్య రాజలింగం, గ్రామ పంచాయతీ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, చిన్నారులు, యువకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం అనంతరం గ్రామ ప్రజలు ప్రభుత్వ సంక్షేమ, విద్యా కార్యక్రమాలను అభినందిస్తూ, ఇలాంటి కార్యక్రమాలు గ్రామాభివృద్ధికి ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. పిల్లల భవిష్యత్తు కోసం విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి చిన్నారి అంగన్వాడీ, ప్రభుత్వ పాఠశాలల ద్వారా నాణ్యమైన విద్యను అభ్యసించేలా తల్లిదండ్రులు కృషి చేయాలని కార్యక్రమంలో పాల్గొన్న పలువురు సూచించారు. గ్రామాభివృద్ధి, విద్యాభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాల సమర్థ అమలుకు ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ ప్రజలు సమిష్టిగా పనిచేయాలని పిలుపునిస్తూ కార్యక్రమం ఘనంగా ముగిసింది.

# బీడీ వర్కర్స్ కాలనీలో ప్రీ-ప్రైమరీ పాఠశాల ప్రారంభం

చిన్నారుల విద్యాభ్యాసానికి నూతన అధ్యాయం --
నాణ్యమైన విద్యకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపు
ప్రీ-ప్రైమరీ విద్యతో చిన్నారుల మేధో వికాసానికి బాటలు -- 21వ వార్డు కౌన్సిలర్ ప్రసన్న లావణ్య-ప్రసాద్



**కామారెడ్డి, రూరల్ జూన్ 19 (ప్రజా జ్యోతి):** కామారెడ్డి పట్టణంలోని బీడీ వర్కర్స్ కాలనీలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పరిధిలో ప్రీ-ప్రైమరీ పాఠశాలను శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ప్రభుత్వ విద్యను మరింత బలోపేతం చేయడంతో పాటు చిన్నారులకు ప్రారంభ దశ నుంచే నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రారంభోత్సవం సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన 21వ వార్డు కౌన్సిలర్ ప్రసన్న లావణ్య--ప్రసాద్ మాట్లాడుతూ, చిన్నారుల భవిష్యత్తుకు ప్రీ-ప్రైమరీ విద్య ఎంతో కీలకమని అన్నారు. పిల్లల్లో చిన్న వయస్సు నుంచే అభ్యాస నైపుణ్యాలు, క్రమశిక్షణ, సృజనాత్మకత పెంపొందించేందుకు ఈ పాఠశాల దోహదపడుతుందని పేర్కొన్నారు. వార్డు పరిధిలోని ప్రతి చిన్నారి ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను పొందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. తల్లిదండ్రులు ప్రీ-ప్రైమరీ పాఠశాలలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని, ప్రభుత్వ విద్యపై విశ్వాసం ఉంచాలని కోరారు. విద్యా సంబంధిత మౌలిక సదుపాయాల కల్పన, విద్యార్థుల అవసరాల తీర్చడం, పాఠశాల అభివృద్ధి వంటి అంశాల్లో తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, చిన్నారులకు మెరుగైన వాతావరణంలో విద్య అందించేందుకు ప్రీ-ప్రైమరీ తరగతులను ఏర్పాటు చేస్తోందని ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారులు తెలిపారు. ప్రీ-ప్రైమరీ విద్య ద్వారా పిల్లల్లో భాషా నైపుణ్యాలు, సామాజిక అవగాహన, సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చెన్నం నాయుడు మాట్లాడుతూ, ప్రీ-ప్రైమరీ స్థాయి నుంచే విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించేలా ప్రత్యేక ప్రణాళిక రూపొందించామని తెలిపారు. ఆటల ద్వారా అభ్యాసం, కథలు, పాటలు, చిత్రలేఖనం వంటి వినూత్న పద్ధతులతో పిల్లల్లో నేర్చుకునే ఆసక్తిని పెంపొందిస్తామని చెప్పారు. ఎంఈఓ ఎల్లయ్య మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న విద్య ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోదని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం, మౌలిక సదుపాయాలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఏపీసీ చైర్‌పర్సన్ లక్ష్మి, వార్డు ఆఫీసర్ అవినాష్, ఎంఈఓ ఎల్లయ్య, ప్రధానోపాధ్యాయుడు చెన్నం నాయుడు, పద్మ, సీఆర్పీ రాములు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, చిన్నారులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం తల్లిదండ్రులు ప్రీ-ప్రైమరీ పాఠశాల ప్రారంభంపై ఆనందం వ్యక్తం చేశారు. చిన్నారులకు నాణ్యమైన విద్య అందించే ప్రభుత్వ చర్యలను అభినందిస్తూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి విద్యా కార్యక్రమాలు కొనసాగించాలని కోరారు. విద్యతోనే సమాజ అభివృద్ధి సాధ్యమని, ప్రతి చిన్నారి ప్రభుత్వ పాఠశాలలో చేరి ఉత్తమ విద్యను అభ్యసించేలా అందరూ కృషి చేయాలని కార్యక్రమంలో పాల్గొన్న పలువురు అభిప్రాయపడ్డారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

## ఓయూలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**హైదరాబాద్ :** ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కళాశాల వద్ద కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు పార్లమెంట్ సభ్యుడు రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలను ఎన్ఎస్యుఐ జాతీయ నాయకులు కోట దుర్గ రాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కోట దుర్గ రాజ్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ రానున్న రోజుల్లో ప్రధానమంత్రి అవడం ఖాయం అన్నారు. రాహుల్ గాంధీని ప్రధాని చేయడానికి ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త, ఎన్ఎస్యుఐ నాయకుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. భారతదేశం అభివృద్ధి చెందాలంటే అది కేవలం రాహుల్ గాంధీ వల్లనే సాధ్యమవుతుందన్నారు...
కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదినం. ఏఐసీసీ పిలుపు మేరకు దేశంలోని అన్ని రాష్ట్రాల్లో కాంగ్రెస్ శ్రేణులు భారీ ఎత్తున బర్త్‌డే వేడుకలు, సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. రాహుల్ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు పార్టీలకు అతీతంగా రాజకీయ ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎక్స్ వేదికగా రాహుల్ గాంధీకి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. “మనకు ఎప్పటికీ స్ఫూర్తిదాయక నాయకుడైన రాహుల్ గాంధీ గారికి నా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. భారతదేశంలో ప్రజాస్వామ్య విలువలను కాపాడటం, సామాజిక న్యాయం అందించడం, ప్రజా సంక్షేమం పట్ల ఆయన చూపిస్తున్న అచంచలమైన నిబద్ధత కోట్లాది మందికి నిరంతరం కొండంత స్ఫూర్తినిస్తోంది. ఆయన దేశానికి, దేశ ప్రజలకు ఇలాగే తన నిరంతర సేవలను కొనసాగించాలి. రాహుల్ గాంధీ గారు ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో, సంతోషంతో, మరింత శక్తితో వర్ధిల్లాలని నేను మనస్ఫూర్తిగా దేవుడిని కోరుకుంటున్నాను” అంటూ సీఎం రేవంత్ రెడ్డి తన ట్వీట్ లో పేర్కొన్నారు. రాహుల్ గాంధీ బర్త్‌డే సందర్భంగా తెలంగాణవ్యాప్తంగా ఉన్న గాంధీ భవన్ సహా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో కాంగ్రెస్ నాయకులు కేకులు కట్ చేసి స్వీట్లు పంచుతున్నారు. పలు ప్రాంతాల్లో పేదలకు అన్నదానాలు, ఆసుపత్రుల్లో పండ్ల పంపిణీ వంటి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.


## ఔటర్ రింగ్ రోడ్డుపై 11 ఏళ్ల బాలుడితో కారు డ్రైవింగ్..

**తండ్రి అరెస్ట్, కారు స్వాధీనం**

**హైదరాబాద్ :** పుత్రోత్సాహం మంచిదే, కానీ పిచ్చికి పరాకాష్టగా మారితేనే ప్రమాదాలు తప్పవు. హైదరాబాద్‌లో ఓ తండ్రి కొడుకు మీద పిచ్చి ప్రేమతో టీనేజ్ కూడా లేని కొడుకు చేతికి కారు స్టీరింగ్ ఇచ్చి డ్రైవింగ్ చేపించి సంబరపడ్డాడు. సీన్ కట్ చేస్తే జైలుకు వెళ్లి ఊచలు లెక్కించాల్సి వచ్చింది. ఔటర్ రింగ్ రోడ్ అంటేనే వాహనాలు అత్యంత వేగంగా దూసుకెళ్లే దారి. బాధ్యులు ఎవరైనా, ఏ చిన్న పొరపాటు జరిగినా ప్రాణాలు పోతాయి. అలాంటి ప్రమాదకరమైన ఓఆర్ఆర్ పై ఓ తండ్రి అత్యంత బాధ్యతారా హిత్యంగా వ్యవహరించాడు. తన 11 ఏళ్ల కుమారుడికి ఖరీదైన కారు స్టీరింగ్ ఇచ్చి డ్రైవింగ్ చేపించి మురిసిపోయాడు. తాను ఎంత పెద్ద తప్పు చేస్తున్నాను, చట్టప్రకారం అది ఎంతటి తీవ్రమైన నేరమనే విషయాన్ని మరిచిపోయి చిక్కుల్లో పడ్డాడు. రాజేంద్రనగర్ ట్రాఫిక్ సీఐ సీహెచ్ రాజు తెలిపిన వివరాల ప్రకారం.. టోలీచౌకీ ప్రాంతానికి చెందిన అబ్దుల్ హాదీ ఇటీవల ఓ ఖరీదైన కారు కొన్నాడు. జూన్ 11వ తేదీ అర్ధరాత్రి సమయంలో ఔటర్ రింగ్ రోడ్డు పై శంషాబాద్ నుంచి గచ్చిబౌలి వెళ్లే మార్గంలో తన మైనర్ కుమారుడికి నడిపేందుకు కారును ఇచ్చాడు. కనీసం టీనేజ్ కూడా లేని ఆ బాలుడు అర్ధరాత్రి వేళ ఓఆర్ఆర్‌పై కారును డ్రైవ్ చేశాడు. అదే సమయంలో ఆ దారిలో మరో కారులో వెళ్తున్న ఓ వ్యక్తి బాలుడు డ్రైవింగ్ చేయడం చూసి ఆశ్చర్యపోయాడు. బాలుడు కారు నడుపుతుండగా వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్టు చేశాడు. ఈ వీడియో ఇంటర్నెట్‌ను షేక్ చేసింది. పలువురు నెటిజన్లు ఎక్స్ వేదికగా ఆ వీడియోను ట్రాఫిక్ పోలీసుల అధికారిక ఖాతాకు ట్యాగ్ చేసి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఆ వైరల్ అయిన వీడియో ఆధారంగా రాజేంద్రనగర్ పోలీసులు రంగంలోకి దిగి, దర్యాప్తు చేపట్టారు. నిఘా ఉంచి కారు నంబర్ ఆధారంగా యజమాని అబ్దుల్ హాదీని గుర్తించారు. డ్రైవింగ్ చేసింది అతడి 11 ఏళ్ల కుమారుడనే విషయం విచారణలో తెలడంతో పోలీసులు కారును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం బాలుడి తండ్రిని అదుపులోకి తీసుకున్నారు.

# వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర మహాసభలు దిశానిర్దేశం చేస్తాయి

జూన్ 20, 21, 22 తేదీల్లో మహబూబ్‌నగర్‌లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాలుగో రాష్ట్ర మహాసభలు
20వ తేదీ భారీ ప్రదర్శన, బహిరంగ సభకు వేలాదిగా తరలిరావాలి
సీపీఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ పిలుపు






**కామారెడ్డి, రూరల్ జూన్ 19 (ప్రజా జ్యోతి** తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాలుగో రాష్ట్ర మహాసభలను విజయవంతం చేసి, వ్యవసాయ కార్మికుల హక్కుల సాధనకు నూతన కార్యాచరణకు బాటలు వేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. శుక్రవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ కార్మికులు, ఉపాధి కూలీలు, భూమిలేని పేదలు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కార మార్గాలను చర్చించి, భవిష్యత్ ఉద్యమ కార్యాచరను ఖరారు చేయడంలో ఈ మహాసభలు చారిత్రాత్మకంగా నిలుస్తాయని అన్నారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాలుగో రాష్ట్ర మహాసభలు ఈ నెల 20, 21, 22 తేదీల్లో మహబూబ్‌నగర్‌లో మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా జరగనున్నాయని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి వేలాదిగా వ్యవసాయ కార్మికులు, ఉపాధి కూలీలు, రైతులు, ప్రజాసంఘాల ప్రతినిధులు, సీపీఎం నాయకులు, కార్యకర్తలు ఈ మహాసభలకు హాజరుకానున్నారని పేర్కొన్నారు.
శనివారం (20వ తేదీ) మధ్యాహ్నం మహబూబ్‌నగర్ మున్సిపల్ టౌన్ హాల్ నుంచి భారీ ప్రదర్శన నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు ఎంబీసీ గ్రౌండ్‌లో జరిగే బహిరంగ సభలో దేశ, రాష్ట్ర స్థాయి ప్రముఖ నాయకులు ప్రసంగించనున్నారని చెప్పారు. ఈ సభకు త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్, సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బి.వి. రాఘవులు, కేంద్ర కమిటీ నాయకులు తమ్మినేని, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీతో పాటు పలువురు జాతీయ, రాష్ట్ర నాయకులు హాజరై వ్యవసాయ కార్మిక ఉద్యమ భవిష్యత్ దిశపై మార్గనిర్దేశం చేయనున్నారని వివరించారు.
గత మూడు సంవత్సరాలుగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించిన పోరాటాలు, సాధించిన విజయాలు, ఎదురైన సవాళ్లు, ప్రభుత్వాల వైఖరి, ప్రజా సమస్యలపై జరిగిన ఉద్యమాలను ఈ మహాసభల్లో సమీక్షించనున్నట్లు చంద్రశేఖర్ తెలిపారు. గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలులో ఏర్పడిన సమస్యలు, పనిదినాల తగ్గింపు, నిధుల కొరత, కూలీలకు సకాలంలో వేతనాలు అందకపోవడం, కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరిచే విధానాలు, గ్రామీణ పేదల జీవనోపాధిపై వాటి ప్రభావం వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చించనున్నట్లు పేర్కొన్నారు.
అదేవిధంగా భూమిలేని నిరుపేదలకు సాగుభూమి పంపిణీ, కనీస వేతనాల అమలు, మహిళా వ్యవసాయ కార్మికుల హక్కుల పరిరక్షణ, సామాజిక భద్రతా పథకాల విస్తరణ, వృద్ధాప్య, వికలాంగ, వితంతు పింఛన్ల పెంపు, గ్రామీణ పేదలకు గృహ స్థలాలు, నివాస గృహాల కల్పన, రైతు--వ్యవసాయ కార్మికుల ఐక్యత, వ్యవసాయ సంక్షోభం నివారణ వంటి అనేక కీలక అంశాలపై తీర్మానాలు ఆమోదించనున్నట్లు తెలిపారు.
వ్యవసాయ రంగంలో యాంత్రీకరణ పెరగడం, ఉపాధి అవకాశాలు తగ్గిపోవడం, పెరుగుతున్న జీవన వ్యయం, కూలీలకు సరిపడా పని దొరకకపోవడం, గ్రామీణ పేదల జీవన ప్రమాణాలు దిగజారడం వంటి పరిస్థితుల్లో ఈ మహాసభలు అత్యంత ప్రాధాన్యతను సంతరించుకున్నాయని ఆయన అన్నారు. వ్యవసాయ కార్మికుల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను మరింత బలోపేతం చేసే కార్యాచరణను ఈ మహాసభలు రూపొందిస్తాయని చెప్పారు.
కామారెడ్డి జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో వ్యవసాయ కార్మికులు, ఉపాధి కూలీలు, రైతులు, మహిళలు, యువత, సీపీఎం కార్యకర్తలు, ప్రజాసంఘాల నాయకులు మహబూబ్‌నగర్‌కు తరలివెళ్లి మహాసభలను విజయవంతం చేయాలని చంద్రశేఖర్ విజ్ఞప్తి చేశారు. ఉద్యమాల ద్వారానే ప్రజల హక్కులు సాధ్యమవుతాయని, అందుకే ప్రతి ఒక్కరూ ఈ మహాసభల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.
ఈ సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొత్త నరసింహులు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దొడ్ల మోహన్, సీపీఎం జిల్లా నాయకులు, వ్యవసాయ కార్మిక సంఘం ప్రతినిధులు, రైతు సంఘం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. మహాసభల విజయవంతానికి జిల్లా వ్యాప్తంగా విస్తృత ప్రచారం నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించారు.

## చీకోటి ప్రవీణ్‌ను విచారించిన సిట్

**హైదరాబాద్ :** తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇవాళ మరో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసు విచారణలో భాగంగా బీజేపీ నేత చికోటి ప్రవీణ్‌ను బంజారాహిల్స్‌లోని సిట్ అధికారులు సుదీర్ఘంగా విచారించి, ఆయన స్టేట్‌మెంట్‌ను రికార్డు చేశారు. విచారణ అనంతరం బయటకు వచ్చిన చికోటి ప్రవీణ్ మీడియాతో మాట్లాడుతూ ఆసక్తికర విషయాలను వెల్లడించారు. తన ఫోన్ ట్యాపింగ్ జరుగుతోందంటూ గతంలోనే తాను డీజీపీకి ఫిర్యాదు చేశానని గుర్తుచేశారు. టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్‌రావు ఈ అక్రమ ట్యాపింగ్ వ్యవహారంలో అత్యంత కీలక పాత్ర పోషించారని నేరుగా ఆరోపించారు. కేవలం కొందరివే కాకుండా, ఏకంగా 2 వేలకు పైగా ఫోన్లను అక్రమంగా ట్యాపింగ్ చేశారని అన్నారు. ఈ కేసు వెనుక ఉన్న అసలు సూత్రధారులు, పెద్ద తలకాయల నిజాలు బయటకు రావాలంటే నిందితులకు వెంటనే ‘నార్కో అనాలసిస్ టెస్ట్’ చేయాలని ప్రవీణ్ డిమాండ్ చేశారు. అలాగే రాధాకిషన్‌రావు కూడబెట్టిన అక్రమ ఆస్తులపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరపాలన్నారు. ఒకవేళ ఇక్కడి అధికారులు గనుక పట్టించుకోకపోతే.. ఈ వ్యవహారంపై కేంద్ర దర్యాప్తు సంస్థలైన ఈడీ, సీబీఐలకు లేఖ రాస్తానని హెచ్చరించారు.

## చేనేత కార్మికుల సమస్యలపై ముఖ్యమంత్రి వినతిపత్రం అందజేసిన మంత్రి కొండా సురేఖ

**వరంగల్ :** వరంగల్ జిల్లా చేనేత సహకార సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో రాష్ట్రంలోని 50కు పైగా చేనేత సహకార సంఘాలకు చెందిన సుమారు 5,000 మంది చేనేత కార్మికులు గత మూడు దశాబ్దాలుగా రాష్ట్ర వస్త్రోత్పత్తి రంగానికి వెన్నెముకగా నిలుస్తున్నారు. బీసీ,ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ హాస్టళ్లు,గురుకుల విద్యాసంస్థలు మరియు ఇతర ప్రభుత్వ విద్యాసంస్థలకు అవసరమైన బెడ్‌షీట్లు,కార్పెట్లు, యూనిఫాంలు తదితర వస్త్ర ఉత్పత్తులను నిరంతరంగా సరఫరా చేస్తూ వేలాది కుటుంబాలకు జీవనోపాధి కల్పిస్తున్నారు. ఈ నేపథ్యంలో చేనేత కార్మికుల ఉపాధి, సంక్షేమం మరియు చేనేత రంగ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని, చేనేత ఉత్పత్తులను కేంద్రీకృత టెండర్ విధానం నుంచి మినహాయించాలని,వారి న్యాయమైన డిమాండ్లను సానుకూలంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రి కొండా సురేఖ

## ఉప సర్పంచ్ ల ఫోరం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా మూడ్ దయానంద్

**ప్రజాజ్యోతి,ఏర్గట్ల, జూన్ 19:** ఏర్గట్ల మండలం లోని బట్టా పూర్ గ్రామ ఉప సర్పంచ్ మూడ్ దయానంద్ నిజామాబాద్ జిల్లా ఉపసర్పంచ్ ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నికైనట్లు పత్రికా ప్రకటనలో తెలిపారు. ఇటీవల జిల్లా పట్టణం నిజామాబాద్ లోని దుబ్బగల్లీ లోని మేరు సంఘం ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన జిల్లా ఉపసర్పంచ్ ల సమావేశం, 'హల్ ఉపసర్పంచ్ ఛలో హైదరాబాద్' కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరణ లో బాగాంగా ఏర్పాటు చేసిన జిల్లా నూతన కార్యవర్గం ఏర్పాటు లో భాగంగా తన పేరును ఉపసర్పంచ్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు బోట్ల కార్తీక్ ఉపసర్పంచ్ ఫోరం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా తనను ప్రకటించారనీ అయన అన్నారు.



ఉపసర్పంచ్ సంక్షేమం కోసం ఉపసర్పంచ్ ల హక్కుల కోసం, గౌరవం కోసం తన వంతు ఉద్యమ కృషి చేస్తానని అయన అన్నారు.ఈ సందర్భంగా ఉపసర్పంచ్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు బోట్ల కార్తీక్ కు, జిల్లా అధ్యక్షుడు మహేష్ కి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వికార్ పాషా, అయన మండలాల ఫోరం అధ్యక్షులు హన్మంత్ రెడ్డి, ఆత్మరాం, చరణ్, భూమేశ్వర్, సేవాలాల్, చంద్రశేఖర్ లావుడ్యా, బద్దం శ్రీనివాస్ రెడ్డి తో పాటు జిల్లా లోని అన్ని మండలాల అధ్యక్షులకు, ఉపసర్పంచ్ లకు అయన కృతజ్ఞతలు తెలిపారు.

## అన్నారం గ్రామంలో ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం -- పాఠ్యపుస్తకాల పంపిణీ



**బీర్కూర్, జూన్ 19 (ప్రజాజ్యోతి):** బీర్కూర్ మండలం అన్నారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తగా పాఠశాలలో చేరిన చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి, విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కవితా పండరి, ఉప సర్పంచ్ నీరడి సాయిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, జీపీఓ హనుమాన్లు పాల్గొని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం గోపాల్ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తల్లిదండ్రులు పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కృష్ణ రెడ్డి,ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## స్వర్ణకారుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి: మియాపూరం శశి కాంత్

..బీర్కూర్ మండల స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం



**బాన్సువాడ ఆర్‌సి, జూన్ 19 (ప్రజా జ్యోతి):** స్వర్ణకారుల సంక్షేమం కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడంతో పాటు పలు డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ బీర్కూర్ మండల స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో మండల తహసీల్దార్‌కు శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు మియాపురం శశికాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో విశ్వబ్రాహ్మణ స్వర్ణకారుల పాత్ర ఎంతో కీలకమైందని పేర్కొన్నారు. రాష్ట్రం ఏర్పడిన అనంతరం స్వర్ణకారుల జీవన పరిస్థితులు మెరుగుపడతాయని ఆశించినప్పటికీ, నానాటికీ వారి ఆర్థిక పరిస్థితి దిగజారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. స్వర్ణకారుల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, 50 సంవత్సరాలు నిండిన ప్రతి స్వర్ణకారుడికి నెలకు రూ.5,000 పెన్షన్ మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. స్వర్ణకారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు చేపట్టేలా చూడాలని తహసీల్దార్‌ను విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో మండల స్వర్ణకార సంఘం అధ్యక్షుడు మియాపురం సూర్యప్రకాశ్, అవుసలి మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## అకాల మరణం చెందిన కుటుంబానికి రూ.20 వేల ఆర్థిక సాయం

**బీర్కూర్ (ప్రజాజ్యోతి) జూన్ 19:** మండలంలోని గ్రామానికి చెందిన కమ్మరి పండరి ఇటీవల అకాల మరణం చెందడంతో ఆయన కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో పడింది. కుటుంబ పరిస్థితిని గుర్తించిన గ్రామ యువకుడు మేరు భరత్ సామాజిక సేవకుడు సితలే రమేష్‌ను సంప్రదించగా, ఆయన తన వాట్సాప్ స్టేటస్ ద్వారా విరాళాల సేకరణ చేపట్టారు. గ్రామస్తులు, దాతల సహకారంతో రూ.20 వేల నగదును సమీకరించి మృతుడి కుటుంబ సభ్యులకు అందజేసి అండగా నిలిచారు.ఈ సందర్భంగా గ్రామ యువకులు ఇటువంటి క్లిష్ట సమయంలో బాధిత కుటుంబాలకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయం అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సితలే రమేష్, మేరు భరత్, అబ్దుల్ నయీం, గంధ్యతం రమేష్, పెంకి రమేష్, నారం ప్రవీణ్, శ్రీకాంత్, పరచు ప్రవీణ్, మేకల మహేష్ తదితర గ్రామ యువకులు పాల్గొన్నారు.



## వ్యవసాయ కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్ ఇంటిని పరిశీలించిన ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి

షార్ట్ సర్క్యూట్ తో వ్యవసాయ కమిషన్ సభ్యుడి ఇంట్లో అగ్నిప్రమాదం

ప్రమాద స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

**నిజామాబాద్ రూరల్ ( ప్రజా జ్యోతి)జూన్ 19** రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్ ఇంట్లో గత రాత్రి షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం సంభవించింది. ఈ విషయం తెలుసుకున్న నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆదర్శ నగర్ లో గల వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదం జరిగిన స్థలాన్ని పరిశీలించారు. ఎటువంటి ప్రాణ నష్టం జరగకపోవడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. కాగా గత అర్ధరాత్రి షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇంట్లో అగ్నిప్రమాదం చోటుచేసుకోగా.. ఇంట్లోనే ఫర్నీచర్ సామగ్రి దగ్ధమైంది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ఏఎంసి చైర్మన్ ముప్ప గంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు భాస్కర్ రెడ్డి , అమృతాపూర్ గంగాధర్,పొలసాని శ్రీనివాస్, బాల్ రాజు, శ్యాంసన్, ధర్మాగౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని పిడిఎస్ యూ వినతి




**నిజామాబాదు ప్రజాజ్యోతి జూన్ 19:** ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల్లో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పి డి ఎస్ యూ నగర కమిటీ ఆధ్వర్యంలో రూరల్ ఎం ఈ ఓ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పి డి ఎస్ యూ నగర అధ్యక్ష కార్యదర్శులు ఎండి. నసీర్, ఆల్గోట్ సృజన్ లు మాట్లాడుతూ,నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత, మౌలిక వసతుల లేమి, తాగునీరు, మరుగుదొడ్లు, ఫర్నిచర్ వంటి సౌకర్యాల కొరత విద్యార్థుల విద్యాభ్యాసంపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని తెలిపారు. వెంటనే ఖాళీ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి, అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రైవేటు పాఠశాలలు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను పాటిస్తూ పారదర్శకంగా వ్యవహరించాలని, అధిక ఫీజుల వసూళ్లు, పుస్తకాలు, యూనిఫార్ములు, ఇతర వస్తువులను బలవంతంగా కొనుగోలు చేయించే విధానాలను అరికట్టాలని కోరారు. విద్యా హక్కు చట్టం ను కచ్చితంగా అమలు చేసి విద్యార్థుల హక్కులను పరిరక్షించాలని విజ్ఞప్తి చేశారు. విద్యను వ్యాపారంగా కాకుండా సామాజిక బాధ్యతగా చూడాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ నగర నాయకులు నితిన్, మణితేజ, శ్రీశాంత్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దవాల్గోట్ ప్రాథమిక పాఠశాలలో పాఠ్య పుస్తకాలు పంపిణీ చేసిన : సర్పంచ్ పిట్ల వనిత నర్సింగ్



**సిరికొండ( ప్రజా జ్యోతి )జూన్ 19** సిరికొండ మండలం పెద్ద వాల్గోట్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు నోటుబుక్కుల పంపిణీ చేసిన సర్పంచ్ పిట్ల వనిత నర్సింగ్, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాము, పంచాయతీ కార్యదర్శి రాజు, వార్డు సభ్యులు ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ యావన్, ఉపాధ్యాయునీలు ప్రియాంక, సౌందర్య, వి డి సి చైర్మన్ సాగర్ గ్రామస్తులు పాల్గొన్నారు

## ఘనంగా రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు

**ప్రజాజ్యోతి,బాల్కొండ జూన్ 19** మెండోరా మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడాలా సాయరెడ్డి మాట్లాడుతూ రాహుల్ గాంధీ దేశ ప్రజల కోసం చేస్తున్న సేవలను కొనియాడుతూ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బడాల సాయి రెడ్డి ప్రసంగించారు.రాహుల్ గాంధీ ప్రజాస్వామ్య పరిరక్షణ, సామాజిక న్యాయం, యువత మరియు రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయకుడని అయన పేర్కొన్నారు. ఆయనకు దీర్ఘాయుష్షు,మంచి ఆరోగ్యం కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిగా వేల్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముత్యం రెడ్డి, సర్పంచ్ బుట్టడి ప్రమోద్ కుమార్,ఉప సర్పంచ్ మిట్టపల్లి రాజేశ్వర్ ,గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నోముల రాజన్న మరియు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## జీకే తండా ప్రభుత్వ పాఠశాలలో సర్పంచ్ పిల్లల ప్రవేశం ప్రభుత్వ బలోపేతానికి పిలుపు

**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి) జూన్.19** ఇందల్వాయి మండల కేంద్రంలోని జీకే తాండ గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ సర్పంచ్ శిరీష మహిపాల్ తన ఇద్దరు పిల్లలను ఈరోజు స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య మెరుగైన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జీకే తాండ గ్రామంలోని ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించి విద్యాభ్యాసం చేయించాలని కోరారు. ప్రభుత్వ బడులను మరింత బలోపేతం చేయాలంటే గ్రామ ప్రజల సహకారం అవసరమని ఆమె పేర్కొన్నారు ప్రైవేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ఉత్తమ విద్య అందుతుందని అందువల్ల గ్రామంలోని ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలోనే చేరేలా తల్లిదండ్రులు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. సర్పంచ్ తన సొంత పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం గ్రామ ప్రజల్లో ప్రభుత్వ విద్య వ్యవస్థ పై విశ్వాసాన్ని పెంపొందించే చర్యగా పలువురు అభిప్రాయపడ్డారు. గ్రామ పెద్దలు తల్లిదండ్రులు స్థానిక ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



## కోటగిరి అయ్యప్ప స్వామి ఆలయంలో ఉండి చోరీ విషయం కేసు విషయమై కోటగిరి పోలీస్ స్టేషన్లో ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు.

బోధన్ ఎసిపి శ్రీనివాస్ వివరాలు వెల్లడించారు

**కోటగిరి, జూన్ 19, ప్రజా జ్యోతి.**కోటగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో శ్రీ సాయి అయ్యప్ప ఆలయంలోఈనెల 17వ తారీఖున రాత్రి జరిగిన హుండీ దొంగతనం కేసు స్థానికంగా చర్చనీయాంశంగా మారిన విషయం అందరికీ తెలిసిందే. అయ్యప్ప ఆలయంలో హుండీ దొంగతనం కేసులో కోటగిరి పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి రెండు రోజుల్లోనే దొంగలను పట్టుకున్నట్లు బోధన్ ఎసిపి శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం కోటగిరి పోలీస్ స్టేషన్ లో ప్రెస్ మీట్ నిర్వహించిన ఎసిపి శ్రీనివాస్ దొంగతనం జరిగిన తీరును, దొంగను పట్టుకున్న వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఏసీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ. అయ్యప్ప ఆలయంలో జరిగిన దొంగతనంలో అనుమానితులను గుర్తించి సిసి ఫుటేజ్ ఆధారంగా పోలీసులతో రెండు బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చేపట్టినట్లు చెప్పారు. శుక్రవారం కోటగిరి మండల కేంద్రంలో ఎస్సై శ్రీనివాస్,, హెడ్ కానిస్టేబుల్ బస్వంత్ రావు, కానిస్టేబుల్ యాదగిరిలు, కొల్లూరు రమేష్ ఇంటి వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఓ వ్యక్తి అనుమానాస్పదంగా కనిపించారు. అతని విచారించే క్రమంలో పారిపోతుండగా పట్టుకుని అయ్యప్ప ఆలయంలో సిసి ఫుటేజ్ లో రికార్డు అయిన వ్యక్తిగా గుర్తించి అతడిని ఆధీనంలోకి తీసుకుని స్టేషన్ కు తీసుకొచ్చి విచారించగా అయ్యప్ప ఆలయంలో దొంగతనం చేసిన ఇద్దరు వ్యక్తుల్లో ఒక వ్యక్తిగా గుర్తించారు. బోధన్ మండలం బెల్లాల్ కు చెందిన రాజు గా అతనిని గుర్తించిన పోలీసులు బీర్కూర్ మండలం మల్లాపూర్ కు చెందిన ఏడుకొండలు అనే మరో వ్యక్తితో కలిసి ఈ దొంగతనానికి పాల్పడినట్లు నిర్ధారించారు. హుండీలో ఉన్న 62 వేల రూపాయలను రాజు, ఏడుకొండలు చెరిసగం పంచుకోగా రాజు వద్ద నుండి 21,660 రూపాయల నగదును,ఓ స్కూటీని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. త్వరలోనే పరారీలో ఉన్న ఏడుకొండలు అనే వ్యక్తిని పట్టుకుంటామని ఏసిపి తెలిపారు. ఈ కేసులో దొంగలను పట్టుకునేందుకు చాకచక్యంగా వ్యవహరించిన ఎస్సై శ్రీనివాస్,, హెడ్ కానిస్టేబుల్ బస్వంత్ రావును, కానిస్టేబుల్ యాదగిరిని ఎసిపి ప్రత్యేకంగా అభినందించారు. ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే నేరాల నియంత్రణ సాధ్యమవుతుందని అన్నారు. అనుకోకుండా ఏవైనా నేరాలు జరిగితే సీసీ కెమెరాల ఆధారంగా వెంటనే వాటిని ఛేదించే ఆస్కారం ఉంటుందని చెప్పారు. ఈ ప్రెస్ మీట్ లో కోటగిరి ఎస్సై శ్రీనివాస్ యాదవ్, హెడ్ కానిస్టేబుల్ బస్వంత్ రావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## భారత వైమానిక దళంలో (అగ్నివీర్‌వాయు) ఎంపికైన సత్యశోధక్ పాఠశాల పూర్వ విద్యార్థి

సత్కరించిన ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య




**సిరికొండ( ప్రజా జ్యోతి )జూన్ 19** భారత వైమానిక దళంలో అగ్నివీర్‌వాయు గా సత్యశోధక్ పాఠశాల పూర్వ విద్యార్థి రావుట్ల జగదీష్ ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణమని తెలియజేయడానికి సంతోషిస్తున్నాము. దేశ రక్షణలో కీలకమైన వైమానిక దళంలో సేవలందించే అవకాశాన్ని పొందిన ఆయన విజయాన్ని పురస్కరించుకుని శుక్రవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య ప్రత్యేక జ్ఞాపిక అందజేసి ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థి తన కృషి, క్రమశిక్షణ, అంకితభావంతో భారత వైమానిక దళంలో స్థానం సంపాదించడం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. యువత తమ లక్ష్యాల సాధనకు నిరంతర శ్రమ, పట్టుదల మరియు దేశభక్తిని అలవర్చుకుంటే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు సిబ్బంది పాల్గొని జగదీష్‌ను అభినందించడమైనది.

# నందిపేటలో విషాదం.. అప్పుల భారంతో హార్డ్‌వేర్ వ్యాపారి బలవన్మరణం

**కస్టమర్లు బాకీలు చెల్లించకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు**

**గడ్డిమందు తాగి చికిత్స పొందుతూ మృతి**

**నందిపేట, ప్రజాజ్యోతి:** నందిపేట మండల కేంద్రంలో ఓ విషాదకర ఘటన చోటుచేసుకుంది. ఆర్థిక ఇబ్బందులు, అప్పుల భారాన్ని తట్టుకోలేక స్థానిక హార్డ్‌వేర్ వ్యాపారి ఎర్రం పవన్ కుమార్ (45) బలవన్మరణానికి పాల్పడగా, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ఘటన కుటుంబ సభ్యులతో పాటు స్థానిక వ్యాపార వర్గాలను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. నందిపేటకు చెందిన ఎర్రం పవన్ కుమార్ చాలా సంవత్సరాలుగా మండల కేంద్రంలో 'రాజేష్ హార్డ్‌వేర్' పేరుతో దుకాణం నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నారు. వ్యాపారాన్ని విస్తరించేందుకు వివిధ మార్గాల్లో అప్పులు చేసి హార్డ్‌వేర్ సామగ్రిని కొనుగోలు చేశారు. అయితే దుకాణం నుంచి మెటీరియల్ తీసుకెళ్లిన పలువురు కస్టమర్లు నెలలు గడిచినా బాకీలు చెల్లించకపోవడంతో ఆయన ఆర్థిక పరిస్థితి క్రమంగా దిగజారింది. ఒకవైపు మార్కెట్‌లో చేసిన అప్పులు, మరోవైపు వాటిపై పెరుగుతున్న వడ్డీలు, రావాల్సిన బకాయిలు అందకపోవడం వల్ల పవన్ కుమార్ తీవ్ర ఆర్థిక ఒత్తిడికి గురయ్యారు. వ్యాపారం ఆశించిన స్థాయిలో సాగకపోవడంతో పాటు అప్పుల ఒత్తిడి రోజురోజుకూ పెరుగుతుండటంతో ఆయన మానసికంగా కుంగిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఇటీవల కాలంలో తరచూ ఆందోళనకు గురవుతూ కుటుంబ సభ్యులతో తన సమస్యలను పంచుకునేవారని పేర్కొన్నారు. ఈ క్రమంలో ఈ నెల 17వ తేదీన లక్కంపల్లి శివారు ప్రాంతానికి వెళ్లిన పవన్ కుమార్ గడ్డిమందు (క్రిమిసంహారక మందు) తాగి అపస్మారక స్థితిలో పడిపోయారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, స్థానికులు వెంటనే ఆయనను జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు అత్యవసర చికిత్స అందించినప్పటికీ ఆరోగ్య పరిస్థితి విషమించి గురువారం సాయంత్రం మృతి చెందినట్లు వైద్య వర్గాలు తెలిపాయి.
మృతుడి భార్య హారిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు నందిపేట పోలీసులు కేసు నమోదు చేశారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఘటనపై అన్ని



కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నట్టు ఎస్ఐ వినయ్ తెలిపారు.

# మాదక ద్రవ్యాల నివారణపై బాల్కొండ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహన

**ప్రజాజ్యోతి,బాల్కొండ జూన్ 19** మాదక ద్రవ్యాలు, డ్రగ్స్, సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన ఉండాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ జాన్ రెడ్డి అన్నారు. బాల్కొండ మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాల్కొండలో విద్యార్థులకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కల్పించారు. గంజాయి,డ్రగ్స్, మత్తు మందులు, గుట్కాలు, ప్రమాదకరమన్నారు. విద్యార్థులు ఇంటర్‌నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని, సైబర్ మోసగాళ్ల ఉచ్చులో పడొద్దని సూచించారు. బ్యాంక్ ఖాతా,ఏటీఎం పిన్ నెంబర్లు, ఓటీపీ వివరాలు చెప్పవద్దన్నారు. ఆశ చూపిస్తే వాటికి ఆకర్షితులు కావొద్దన్నారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే టోల్‌ఫ్రీ నెంబర్ 1930 కి కాల్ చేయాలన్నారు. వ్యక్తిగత ఫొటోలను డీపీలుగా పెట్టుకోవద్దన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేనివారు డ్రైవింగ్ చేయవద్దన్నారు. చదువుతోనే సమాజంలో గుర్తింపు లభిస్తుందన్నారు. ఉన్నత లక్ష్యంతో ముందుకు వెళ్లాలని



సూచించారు. ఎవరైనా మత్తు పదార్థాలు విక్రయించినా, సేవించినా ఉపాధ్యాయులకు గాని ప్రధానోపాధ్యాయులకు తెలియజేయాలన్నారు. మాదకద్రవ్యాలను వినియోగించే వారి పట్ల సహకరించే వారి పైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్ సందర్భంగా మండల స్టేషన్ హౌస్ ఆఫీసర్ శైలేందర్ మాట్లాడుతూ విద్యార్థులు మంచి విద్యార్థితో ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. కేవలం చదువు వలన ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చు నన్నారు , చదువుకు ధనిక, బీద, తారతమ్యాలు లేవని,మాట్లాడుతూ ప్రాణాంతకమైన మాదకద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలన్నారు. మాదక ద్రవ్యాలు రవాణా చేసినా, విక్రయించినా, సేవించినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు వ్యక్తిగత జీవితాన్ని కుటుంబాన్ని, భవిష్యత్‌ను నాశనం చేస్తాయన్నారు. విద్యార్థులు, యువత మాదకద్రవ్యాల వలలో చిక్కు కొకుండా జాగ్రత్త పడాలని సూచించారు. విద్యార్థులు తమ లక్ష్యాల ను ఎంచుకొని క్రమశిక్షణతో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు ఎం. ప్రశాంత్ కుమార్, వేల్పూర్ శ్రీనివాస్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రైతులను బిజెపి, బిఆర్ఎస్ తప్పుదోవ పట్టిస్తున్నాయి

: ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డిలి

**అక్రమ రవాణాను అరికట్టేందుకే యూరియా యాప్**

**సమస్యలు తెలుసుకునేందుకు.. రైతుల వద్దకే ఎమ్మెల్యే**

**రైతులను కష్టపెట్టే పని కాంగ్రెస్ చెయ్యదు**

**కేంద్రం విధించే పరిమితులతో యూరియా కొరత**

**రాష్ట్రానికి రావాల్సిన కోటా యూరియా కేంద్రం ఇవ్వట్లేదు**

**రైతులను బీజేపీ, బిఆర్ఎస్ తప్పుదోవ పట్టిస్తూ.. రోడ్లపైకి తెస్తున్నారు**

**యాప్ లో తలెత్తే సమస్యలను పరిష్కరిస్తాం**

**కేంద్రం ఇస్తలేదు.. ఉన్న నిల్వలను పొదుపుగా వాడేందుకు ప్రభుత్వం యత్నం**

**208 రైతు వేదికల్లో యూరియా నిల్వలు**

**డిచ్ పల్లి్రాజూ లో యూరియా పై రైతులకు అవగాహన**

**రైతుల సమస్యలు ఆలకించిన ఎమ్మెల్యే**





**నిజామాబాద్ రూరల్ ( ప్రజా జ్యోతి)జూన్ 19** రైతులను కష్టపెట్టే పని కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికీ చెయ్యదని, ఇది రైతుల ప్రభుత్వమని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి పేర్కొన్నారు. డిచ్ పల్లి గ్రాజూ ఆధ్వర్యంలో శుక్రవారం రైతులకు యూరియా పై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా .. ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు . ఈ సందర్భంగా సొసైటీలో నిల్వ ఉన్న యూరియా , ఇతర ఎరువులను పరిశీలించారు. సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులను పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. యూరియా యాప్ లో రైతుతో దగ్గరుండి బుకింగ్ చేయించి, యాప్ వల్ల తలెత్తే సమస్యలను అడిగి తెలుసుకొని రైతుల సందేహాలను నివృత్తి చేశారు.
సొసైటీ పరిధిలోని 4 గ్రామాల రైతువేదికల నుండి యూరియా పంపిణీ జరుగుతుందని సొసైటీ చైర్మన్ రాంచందర్ గౌడ్ వివరించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉదయం 6 గంటల నుండే యాప్ లో బుకింగ్ ప్రారంభిస్తున్నామని తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి మాట్లాడుతూ.. కేంద్రం విధించే కోతల కారణంగా తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన స్థాయిలో యూరియా నిల్వలు రాలేదన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రానికి వచ్చిన యూరియా నిల్వలను అందరూ రైతులకు పొదుపుగా పంపిణీ జరిగేలా పకడ్బందీగా చర్యలు తీసుకుంటుందన్నారు. యూరియాను రైతులు పొదుపుగా వాడుకునేందుకు, అదేవిధంగా అక్రమ రవాణా ని అరికట్టేందుకు ప్రభుత్వం యాప్ ను ప్రవేశపెట్టిందని వివరించారు. ఈ నేపథ్యంలో యాప్ లో అక్కడక్కడ సాంకేతిక కారణాల వల్ల రైతులు కొంత ఇబ్బందులు పడుతున్నారని వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. నిజామాబాద్ జిలాలో సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని ఇప్పటి వరకు లక్షా 58,697 మంది రైతులు 4,59,776 యూరియా బస్తాలు రైతులు యాప్ ద్వారా కొనుగోలు చేసుకున్నారని గుర్తుచేశారు. ప్రస్తుతం జిల్లాలో 2,34,731 యూరియా సంచులు అందుబాటులో ఉన్నాయన్నారు. దాదాపుగా 208 రైతు వేదికల నుండి యూరియా విక్రయం జరుగుతుందని తెలిపారు. రైతుల సమస్యలు ధైర్యంగా విని భరోసా కల్పించేందుకే ఇక్కడికి వచ్చానాని.. ఒకవేళ చిత్తశుద్ధి లేకుంటే వచ్చేవాళ్లమే కాదన్నారు. కేంద్రం విధించిన పరిమితుల కారణంగా తెలంగాణను యూరియా నిల్వలు రావడం లేదన్నారు. ఈ విషయమై ఇదివరకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల కేంద్రానికి లేఖ సైతం రాసిన ఎటువంటి ప్రయోజనం లేదన్నారు. ఇలా కేంద్రం రైతు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న తీరును ఇక్కడి బీజేపీ నాయకులు కప్పిపుచ్చేందుకు యాప్ పేరిట రైతులను పక్కదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. ఇక బీజేపీకి తోడు దొంగల బిఆర్ఎస్ జతగా మారి.. రైతులను రోడ్లపైకి వచ్చేలా రెచ్చగొడుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో యూరియా కొరతతో రైతులు ఎంత ఇబ్బందులు పడ్డారో అందరికీ తెలుసని అన్నారు.
తప్పకుండా యాప్ లో తలెత్తే సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని, బుకింగ్ లో రైతులు ఇబ్బందులు పడకుండా ప్రతి కేంద్రంలో ఒక హెల్పర్ ను ఏర్పాటు చేస్తామన్నారు. ఇది రైతుల ప్రభుత్వమని రైతులను కష్టపెట్టే పని కాంగ్రెస్ ఎప్పటికీ చెయ్యదన్నారు. రైతులు వాస్తవాలు తెలుసుకొని.. బీజేపీ,బిఆర్ఎస్ పార్టీల మాయలో పడొద్దని హితవు పలికారు. అదేవిధంగా ఈ ఏడు ఎల్ నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు భిన్నంగా ఉండనున్నాయని రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటిస్తూ.. పంటలు వేసుకోవాలని సూచించారు. సంప్రదాయ పంటలు మాత్రమే కాకుండా పంట మార్పిడిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తర్వాత అధిక లాభాలు వస్తాయని సూచించారు. రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని పేర్కొన్న ఆయన.. ఎలాంటి సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అమృతాపూర్ గంగాధర్, మాజీ ఐడీసీఎంఎస్ చైర్మన్ లు మునిపల్లి సాయరెడ్డి, తారాచంద్ పార్టీ నాయకులు పొలసాని శ్రీనివాస్, వాసు, ధర్మాగౌడ్, అంబర్ సింగ్,శ్రీనివాస్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు , నాయకులు , రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నాగిరెడ్డిపేట్ ఇంచార్జి ఏపీఎంగా కొమ్ము దత్తు

–బాధ్యతలు స్వీకరణ

**నాగిరెడ్డిపేట్,జూన్19(ప్రజాజ్యోతి);** నాగిరెడ్డిపేట్ ఇంచార్జి ఏపీఎంగా కొమ్ము దత్తు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ ఎల్లారెడ్డి ఏపీఎం రాంనారాయణ గౌడ్ ఇంచార్జి ఏపీఎంగా కొనసాగారు. దింతో జిల్లా అధికారులు ధర్మారెడ్డిలో సీసీ గా విధులు నిర్వహిస్తున్న దత్తును ఇంచార్జి ఏపీఎంగా నియమించడంతో ఆయన మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇంచార్జి ఏపీఎం గా



బాధ్యతలు స్వీకరించిన దత్తును మహిళా సమాఖ్య అధ్యక్షురాలు బెస్త శాంత,సీసీలు, సమాఖ్య సిబ్బంది శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంలు నారాయణ,నజీర్, రషీద్,రవి,అకౌంటెంట్ రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## గజ్యానాయక్ తాండ ప్రభుత్వ పాఠశాలలో పుస్తకాల పంపిణీ.....

**మాచారెడ్డి జూన్ 19.(ప్రజా జ్యోతి)** మాచారెడ్డి మండలం గజ్యా నాయక్ తండ చౌరస్తా ప్రాథమిక పాఠశాలలో సర్పంచ్ రావుల వినోద ఆధ్వర్యంలో అక్షర అభ్యాసం నిర్వహించి విద్యార్థులకు పుస్తకాలు నోటు బుక్కులు పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుంది. కావున గ్రామపంచాయతీలోని పరిధిలోని విద్యార్థులు అందరూ కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదవాలని విజ్ఞప్తి చేశారు.



తదానంతరము గ్రామంలోని విద్యార్థుల ఇంటికి వెళ్లి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వార్డు సభ్యులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు

**మాచారెడ్డి జూన్ 19. (ప్రజాజ్యోతి)** అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అగ్రనేత లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా మాచారెడ్డి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మాచారెడ్డి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చెల్లాపురం రాజిరెడ్డి పండ్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యువకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది. మహమ్మద్ షాదుల్, శ్రీశైలం, రాకేష్, బన్నీ, సంతోష్ రెడ్డి, మల్లేష్, రవి, రాజ్ కుమార్, రమేష్, మహేష్,



ప్రశాంత్, భాను, రవీందర్ తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం



**నాగిరెడ్డిపేట్,జూన్19(ప్రజాజ్యోతి);** నాగిరెడ్డి పేట్ మండలంలోని జప్తి జానకంపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటైన ప్రీ ప్రైమరీ పాఠశాలలోని విద్యార్థులకు మంగళవారం సామూహిక అక్షరాబ్యాసం నిర్వహించారు. ఈ సందర్బంగా గ్రామా సర్పంచ్ అక్కల పరమేశ్వరి విద్యార్థులకు సాంప్రదాయ పద్ధతిలో అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ బడి...అమ్మ ఒడి లాంటిదని,ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రభుత్వం సకల సౌకర్యాలు కల్పిస్తుందని,తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలకే పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ బాల్ రాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**నాగిరెడ్డిపేట్,జూన్19(ప్రజాజ్యోతి);** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని నాగిరెడ్డిపేట్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "దేశ ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న యువ నాయకుడు రాహుల్ గాంధీ,ప్రజాస్వామ్య పరిరక్షణ



కోసం ఆయన చేస్తున్న కృషి అభినందనీయం అని కొనియాడారు. రాహుల్ నేతృత్వంలో దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేలా ప్రతి ఒక్క కార్యకర్తలు కృషి చేయాలని పేర్కొన్నారు. అనంతరం పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డిపేట్ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు మురళి గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇమామ్ సాబ్, మండల జనరల్ సెక్రెటరీ కిరణ్,బీసీ సెల్ ప్రెసిడెంట్ సాయాగౌడ్,యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ప్రశాంత్,సోషల్ మీడియా ఇన్చార్జ్ సిద్దు,కార్యవర్గ సభ్యులు కిష్టయ్య,నారాయణరెడ్డి,షరీఫ్, మధు,సన్నీ,బోరంచ సాయిలు,ఎంవైఎఫ్ ప్రెసిడెంట్ సంతోష్,సన్నీ,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# త్యాగధనుల కుటుంబం నుండి వచ్చిన మహోన్నతమైన వ్యక్తి రాహుల్ గాంధీ: ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి


- ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు
- బీజేపీకి సరైన ప్రతిపక్షంగా రాహుల్ గాంధీ
- మోదీ పాలనలో అన్ని ధరలు ఆకాశాన్నంటున్నాయి
- బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోంది
- పటేల్,గాంధీజీలను అభినందించే బీజేపీ కాంగ్రెస్ తిట్టడం హాస్యాస్పదం
- రాహుల్ గాంధీని ప్రధాని చేసే దిశగా పార్టీ శ్రేణులు సంఘటితం కావాలి



త్యాగధనుల కుటుంబం నుండి వచ్చిన మహోన్నతమైన వ్యక్తి ,కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ రాజ్యంగా విలువల్ని కాపాడుతూ.. ప్రధాన ప్రతిపక్షంగా బీజేపీ పై పోరాటం చేస్తున్నారని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి పేర్కొన్నారు . రాహుల్ గాంధీ 56 వ జన్మదిన వేడుకలను శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల నడుమ ఘనంగా జరుపుకున్నారు . ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.. రాహుల్ గాంధీ నాయకత్వం వర్ధిల్లాలి.. కాబోయే ప్రధాని రాహుల్ గాంధీ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ హోరెత్తించారు. ఈ మేరకు ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి మాట్లాడుతూ.. దేశంలో బీజేపీ ప్రభుత్వం రాజ్యంగావద్ద సంస్థల్ని నిర్వీర్యం చేస్తూ.. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని విమర్శించారు. ఇటీవల మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ ను కుట్రపూరితంగా తిరస్కరించడం వెనుక రాజకీయ దురుద్దేశం ఉందన్నారు. కేసు లేకున్నా కేసు ఉన్నట్లుగా చిత్రీకరించి నామినేషన్ ను తిరస్కరించడం దారుణమన్నారు. మీనాక్షి నటరాజన్ గాంధేయవాది అని అలాంటి ఆమెను అవమానించేలా వ్యవహరించడం ముమ్మాటికి రాజకీయ కక్షసాధింపు చర్య అని అభివర్ణించారు. బీజేపీ ప్రభుత్వం ఆఖరికి అండమాన్ లోని దీవులను కూడా అమ్ముకునే పరిస్థితికి వచ్చిందన్నారు.ఓ వైపు గాంధీజి సిద్ధాంతాలను కొనియాడుతూనే మరోవైపు గాంధీజీ హత్యకు కారకుడైన గాడ్ సే ను సమర్థించడం బీజేపీ కపట గౌరవానికి నిదర్శనం అన్నారు. బీజేపీ అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలను దీటుగా తిప్పికొట్టే సరైన నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు. రాబోవు రోజుల్లో రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమని ఆ దిశగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అందరూ సంఘటితమై రాహుల్ గాంధీ నాయకత్వాన్ని బలపరచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు భాస్కర్ రెడ్డి , ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు అమృతాపూర్ గంగాధర్, బాల్ రాజు, ఎర్రన్న, తారాచంద్, పొలసాని శ్రీనివాస్, రాంచందర్ గౌడ్, శ్యాంసన్, వాసు, ధర్మాగౌడ్, శ్రీనివాస్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు , నాయకులు , రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లాలో 70 గ్రామాలలో సమగ్ర రీ-సర్వే నిర్వహణకు నోటిఫికేషన్ జారీ

**కామారెడ్డి ప్రతినిధి జూన్ 19. (ప్రజాజ్యోతి)** తెలంగాణ ప్రభుత్వ ప్రధాన భూ పరిపాలన కమిషనర్ (సీసీఎల్ఏ) రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి లోకేష్ కుమార్ శుక్రవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న సమగ్ర రీ-సర్వే కార్యక్రమం పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో అన్ని జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా సర్వే భూ రికార్డుల అధికారులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో భూ రికార్డుల ఆధునీకరణ, సరిహద్దుల నిర్ధారణ, రీ-సర్వే ప్రక్రియలో అనుసరించాల్సిన విధివిధానాలపై సమగ్రంగా చర్చించారు. జిల్లాల్లో ప్రతిపాదిత గ్రామాల రీ-సర్వే కార్యక్రమాన్ని పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని లోకేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు పూర్తి అవగాహన కల్పించి, అభ్యంతరాలు, క్లెయిమ్‌లను నిబంధనల మేరకు పరిశీలించి పరిష్కరించాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, అదనపు కలెక్టర్ విక్టర్, సర్వే లాండ్ అధికారి పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలో నూతనంగా ప్రతిపాదించిన 70 గ్రామాలలో సమగ్ర రీ-సర్వే కార్యక్రమాన్ని చేపట్టేందుకు జిల్లా కలెక్టర్ సర్వే అండ్



బౌండరీస్ చట్టం, 1923లోని సెక్షన్ 6(1) ప్రకారం 12.06.2026 తేదీన జిల్లా గెజిట్ నెం.175 ద్వారా నోటిఫికేషన్ జారీ చేసినట్లు తెలిపారు. జిల్లాలోని ప్రతి మండలంలో మూడు గ్రామాల చొప్పున మొత్తం 70 గ్రామాలను ఈ సమగ్ర రీ-సర్వే కార్యక్రమానికి ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. భూ రికార్డులను ఆధునీకరించడం, సరిహద్దులను ఖచ్చితంగా నిర్ధారించడం, భూ వివాదాలను తగ్గించడం మరియు భూములకు సంబంధించిన సమాచారాన్ని పారదర్శకంగా నమోదు చేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. నోటిఫికేషన్ ప్రతులను సంబంధిత తహసీల్దార్లు, ఎంపీడీవోలు, గ్రామపంచాయతీ కార్యాలయాలకు పంపించి, ప్రజల అవగాహన కోసం ఆయా కార్యాలయాల నోటీసు బోర్డులపై ప్రదర్శించాల్సిందిగా ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు. ప్రతిపాదిత రీ-సర్వే గ్రామాలకు సంబంధించి ఎవరికైనా అభ్యంతరాలు, క్లెయిమ్‌లు లేదా సూచనలు ఉన్నట్లయితే, నోటిఫికేషన్ ప్రచురితమైన తేదీ నుండి నిర్దేశిత గడువులోగా సంబంధిత తహసీల్దార్ కార్యాలయం లేదా జిల్లా సర్వే మరియు భూ రికార్డుల కార్యాలయం, కామారెడ్డికి లిఖితపూర్వకంగా సమర్పించవచ్చని జిల్లా పరిపాలన సూచించింది.
రీ-సర్వే ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయడానికి ప్రజలు పూర్తి సహకారం అందించాలని, సర్వే అధికారులు కోరినప్పుడు అవసరమైన సమాచారం, సంబంధిత పత్రాలు అందించాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి






**కామారెడ్డి ప్రతినిధి జూన్ 19. (ప్రజాజ్యోతి)** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్-2026) కార్యక్రమాన్ని పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి హైదరాబాద్ నుంచి టి-స్వాన్ ద్వారా నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, అదనపు కలెక్టర్ విక్టర్ ఎన్.వి గిరి,సమందిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం అమలుపై జిల్లా అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ నెల 25వ తేదీ నుంచి జూలై 24వ తేదీ వరకు బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేసి తిరిగి సేకరిస్తారని తెలిపారు. ఓటరు జాబితా పరిశుద్ధత, ఖచ్చితత్వం కోసం ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యతతో నిర్వహించాలని సూచించారు. జిల్లాలోని బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి ఏజెంట్లకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి, కార్యక్రమంపై పూర్తి అవగాహన కల్పించాలని, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో తరచూ సమావేశాలు నిర్వహించి, వారి సూచనలు స్వీకరించాలని పేర్కొన్నారు.
ఈ నెల 23వ తేదీన జుక్కల్ లో శిక్షణ బి ఎల్ ఓ లకు ఇవ్వనున్నట్లు తెలిపారు. బి ఎల్ ఓ లు తప్పని సరిగా ఐడి కార్డులు వేసుకోవాలని అన్నారు. జూలై 24వ తేదీలోగా పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ పూర్తి చేయడం, జూలై 31న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం అభ్యంతరాల స్వీకరణ, పరిష్కారం పూర్తిచేసి అక్టోబర్ 1న తుది ఓటరు జాబితా ప్రచురించనున్నట్లు వివరించారు. వృద్ధులు, దివ్యాంగులు, అనారోగ్యంతో బాధపడుతున్న ఓటర్ల నమోదుపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించేందుకు మీడియా, సోషల్ మీడియా, బ్యానర్లు, హోర్డింగ్ల ద్వారా ప్రచారం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.
వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్, ఎన్నికల నమోదు అధికారులు, సహాయ ఎన్నికల నమోదు అధికారులు , సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి.

.. జిపి వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు సత్తెమ్మ.

**ప్రజాజ్యోతి , ఏర్గట్ల:** గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని జిపి వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు సత్యమ్మ డిమాండ్ చేశారు. శుక్రవారం రోజునతెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా,,ఎర్గట్ల మండల కేంద్రంలోని ఎం పి డి ఓ కార్యాలయం వద్ద ధర్నా చేసి గ్రామపంచాయతీ వర్కర్స్ సమస్యలను పరిష్కరించాలని ఎంపీడీవో కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గ్రామపంచాయతీ కార్మికులకు పెంచుతానాన్ని ప్రకటించిన జీతాలను వెంటనే అమలు చేయాలని, ప్రతి నెలఒకటో తారీఖు నాడు ఇవ్వాలని, అట్లాగే ఉద్యోగ భద్రత కల్పించి పీఎఫ్ ఈఎస్ఐ ఇన్సూరెన్స్ అమలు చేయాలి, పెరుగుతున్న జనాభాకు అనుకూలంగా కార్మిక సంఖ్యను పెంచాలి, పని భారం తగ్గించి, మల్టీపర్పస్ 51 జీవోను రద్దు చేయాలని కారోబార్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని, కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని, చనిపోయిన కుటుంబానికి పది లక్షల గ్రాట్యూటీ ఇవ్వాలని,, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో, అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు దయల్ సింగ్, ఏర్గట్ల మండలంలోని వివిధ గ్రామాల గ్రామపంచాయతీ కార్మీకులు, తదితరులు పాల్గొన్నారు,




# గంగారం తండా ఆరో వార్డులో మిషన్ భగీరథ నీటి సమస్యకు పరిష్కారం



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి) జూన్. 19** ఇందల్వాయి మండల కేంద్రంలోని గంగారం తండా గ్రామపంచాయతీ పరిధిలోని ఆరో వార్డు ప్రజలు గత కొన్ని రోజులుగా మిషన్ భగీరథ తాగునీటి సరఫరా లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామపంచాయతీ ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకొని సమస్య పరిష్కారానికి కృషి చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సంగీత దిలీప్ మాట్లాడుతూ ఆరో వార్డు ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను గుర్తించి ప్రత్యేక చర్యలు చేపట్టామని. ఈరోజుతో సమస్య పూర్తిగా పరిష్కారం అయినట్లు ఆమెతెలిపారు. అనంతరం తిరుమనపల్లి సర్పంచ్ కిషన్ వార్డ్ సభ్యులు గ్రామపంచాయతీ ప్రతినిధులు కలిసి గంగారం తండా గ్రామపంచాయతీ పరిధిలో ఆరో వార్డుకు మిషన్ భగీరథ నీటి సౌకర్యం అందుబాటులోకి తీసుకురావడానికి శ్రమించి విజయవంతంగా నీటి సరఫరా పునరుద్ధించారు. దీంతో ఆనందం వ్యక్తం చేసిన ఆరవాడ ప్రజలు వార్డు సభ్యులు సంబంధిత ప్రజా ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు గ్రామ సర్పంచ్ సంగీత దిలీప్ తిరుమనపల్లి సర్పంచ్ కిషన్. ఉప సర్పంచ్ ధూమ వార్డ్ సభ్యులు నరేందర్ కరోబార్ శ్రీనివాస్ తదితరులు చేసిన కృషి వల్ల తమ సమస్యను తీరిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ప్రజలు ప్రజా ప్రతినిధులు వార్డ్ సభ్యులు అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు

# బాల్కొండలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**ప్రజాజ్యోతి,బాల్కొండ జూన్ 19** కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత, ప్రియతమ నాయకులు,లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించడం జరిగింది.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సట్ల ప్రవీణ్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమక్షంలో కేక్ కోసి రాహుల్ గాంధీ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ ప్రజల సంక్షేమం,సామాజిక న్యాయం,రాజ్యాంగ పరిరక్షణ కోసం ఆయన చేస్తున్న పోరాటం మరింత విజయవంతం కావాలని ఆకాంక్షించడం జరిగింది.కోసి మిఠాయిలు పంచుకోవడం జరిగింది.దేశ ప్రగతి కోసం,సేవే లక్ష్యంగా, అంకితభావం, నిజాయితీ, నిపార్ధంతో ప్రజల అభివృద్ధికి అలుపెరగని పోరాటం చేస్తున్నారని అన్నారు, ఆయన నిండు నూరేళ్లు ఆయుష్య ఆరోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ పార్టీ నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ జన్మదిన వేడుకల్లో ముఖ్య నాయకులు గున్నాల వెంకటేష్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు సంజీవ్ గౌడ్,డీసీసీ ఉపాధ్యక్షుడు చాట్ల నరేష్, డీసీసీ కార్యదర్శి మహమ్మద్ యూనిస్,యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తౌట్ అరవింద్,డీసీసీ మాజీ కార్యదర్శి చిక్యాల శ్రీనివాస్,డీసీసీ అధికార ప్రతినిధి తమ్మె కపిల్, ఇత్వార్ పేట్ సర్పంచి పత్కాల సంతోష్, వేల్పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇమ్రాన్ ఖాన్,గ్రామ శాఖ అధ్యక్షులు కనికరపు గంగాధర్, మాటిగం గంగమల్లు,నాయకులు కుందారం శ్రీనివాస్,పుప్పాల విద్యా సాగర్, వార్డు సభ్యులు పిట్ల దయాకర్, పుల్లాయి నవీన్ కుమార్,మాజీ ఉపసర్పంచిలు షేక్ వాహబ్,రాజ్ కుమార్,మేక సతీష్,జక్క పద్మారావు,గడ్డం రవి,షేరు,చెని నగేష్,పిప్పెరా అశోక్, ధోన్పాల్ సాయన్న,మేక నాగేష్,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ



**సిరికొండ ( ప్రజా జ్యోతి )జూన్ 19** సిరికొండ గ్రామంలో సర్పంచ్ సాయి చరణ్ ఉపసర్పంచ్ శోభన్, ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యార్థులకు ప్రభుత్వం ఇచ్చే ఉచిత సరఫరా చేయబడిన పాఠ్యపుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు దేగాం సాయన్న వార్డు నెంబర్ కనకదుల మురళి మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మొటాల రాము పాఠ్య పుస్తకాలు నోటుబుక్కులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు ప్రధానోపాధ్యాయులు సతీష్ గౌడ్ మాట్లాడుతూ ప్రవేట్ పాఠశాలలో చదివి విద్యార్థుల తల్లిదండ్రుల ఆలోచన విధం లో మార్పు రావాలని ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత స్థాయిలో ఉన్నాయని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు

## యూరియా పాత విధానంలో పంపిణీ చేయాలి

**రామారెడ్డి జూన్ 19 (ప్రజాజ్యోతి)** రామారెడ్డి మండలం పోసానిపేట గ్రామంలో రైతు ప్రభుత్వమని చెప్పుకునే ప్రభుత్వానికి నిరసనగా నూతనంగా యూరియా యాప్ ఎత్తివేసి పాస్ బుక్కుల ద్వారా పాత పద్ధతిలో రైతులకు సరిపడా యూరియా అందించాలని ఎల్లారెడ్డి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు జాజాల సురేందర్ ఆదేశానుసారంతో మరియు రామారెడ్డి మండల మాజీ ఎంపీపీ నా రెడ్డి దశరథ్ రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు టంకరి రవి, మాజీ రైతుబంధు అధ్యక్షులు సిహెచ్ తిరుపతి,వార్డ్ మెంబర్స్ టంకరి రాజేందర్, సుతారి సురేష్, పోతుల లింగారెడ్డి,నాయకులు లింబాద్రి నాయక్, బట్టు ఆనంద్, తెడ్డు దినేష్, మూదం బాలరాజు, బండి రాములు, కనుగొందుల చింటూ, బండి పెంటయ్య, కురుమ బాలమల్లు, మ్యాదరి లింగం,గ్రామ రైతులు పాల్గొన్నారు.



## మహిళా సమైక్య భవనంకు శంకుస్థాపన

-- సర్పంచ్ బండి ప్రవీణ్



**రామారెడ్డి జూన్ 19 (ప్రజాజ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని మహిళా సమైక్య ఆధ్వర్యంలో 10 లక్షల రూపాయలతో నూతన భవనానికి శంకుస్థాపన శుక్రవారం గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్, ఉప సర్పంచ్ నవీన్, గ్రామ పాలకవర్గం ఆధ్వర్యంలో ఘనంగా శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ యొక్క భవన నిర్మాణానికి కృషి చేసిన స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ రావు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రవీణ్, ఉప సర్పంచ్ నవీన్, గ్రామ సెక్రెటరీ, ఎంపీవో తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచ్ రవీందర్ గౌడ్, పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ పశుపతి, ఏఎంసీ డైరెక్టర్ రావుఫ్, ఏపిఎం పద్మావతి, కాంగ్రెస్ నాయకురాలు అంజమ్మ, వార్డు సభ్యులు, మహిళలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొనడం జరిగింది.

## కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలు

-- యశోద హాస్పిటల్

**కామారెడ్డి టౌన్ జూన్ 19 (ప్రజాజ్యోతి)** హైటెక్ సిటీ యూనిట్ అరుదైన ఘనత హైదరాబాద్‌లోని యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ యూనిట్ కిడ్నీ చికిత్స విభాగం అరుదైన మైలురాయిని అధిగమించింది. ప్రముఖ నెఫ్రాలజిస్టులు డాక్టర్ రాజశేఖర చక్రవర్తి, డాక్టర్ పి. విజయ్ వర్మల నేతృత్వంలోని వైద్య బృందం ఇప్పటి వరకు 381 కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించి, వందలాది మంది రోగులకు నూతన జీవితాన్ని అందించింది. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలోని యశోద హాస్పిటల్ బ్రాంచ్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వైద్య నిపుణులు కిడ్నీ మార్పిడి రంగంలో తాము సాధించిన పురోగతిని వివరించారు. సాధారణంగా కిడ్నీ మార్పిడికి దాత, గ్రహీతల రక్త గ్రూపులు సరిపోవడం అవసరమని, అయితే యశోద హాస్పిటల్ వైద్య బృందం రక్త గ్రూపులు వేర్వేరుగా ఉన్న రోగులకు కూడా విజయవంతంగా కిడ్నీ మార్పిడి నిర్వహించి, వారికి ఆరోగ్యకరమైన జీవితం అందించడంలో సఫలమైందని తెలిపారు. వయస్సు చికిత్సకు అడ్డం కాదని నిరూపిస్తూ, 60 ఏళ్ళు దాటిన వృద్ధులలో కూడా కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించినట్లు వైద్యులు వెల్లడించారు. అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లోనూ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ఈ విజయాలను సాధించినట్లు పేర్కొన్నారు. డాక్టర్ పి. విజయ్ వర్మ మాట్లాడుతూ,కిడ్నీ వైఫల్యంతో బాధపడే రోగులకు డయాలసిస్ తాత్కాలిక ఉపశమనం మాత్రమే.కిడ్నీ మార్పిడి ద్వారా రోగుల జీవన ప్రమాణాలు గణనీయంగా మెరుగుపడతాయి. మేము నిర్వహించిన 381 ట్రాన్స్‌ప్లాంట్లు కేవలం సంఖ్య మాత్రమే కాదు, 381 కుటుంబాల్లో వెలుగులు నింపిన విజయగాథలు. రక్త గ్రూపులు వేరైనా కిడ్నీ మార్పిడి సాధ్యమే అనే అవగాహన ప్రజల్లో పెరగాల్సిన అవసరం ఉంది. అని అన్నారు. అత్యాధునిక మౌలిక సదుపాయాలు, అనుభవజ్ఞులైన వైద్య బృందంతో యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ యూనిట్ కిడ్నీ సంబంధిత వ్యాధులకు అంతర్జాతీయ ప్రమాణాలతో చికిత్సలు అందిస్తూ దేశంలోనే ప్రముఖ ట్రాన్స్‌ప్లాంట్ కేంద్రంగా ఎదుగుతోందని వైద్యులు తెలిపారు.




## ప్రభుత్వ ఆదేశాల మేరకు. ఆసరా పెన్షన్ పథకం. ఆఖరు తేది 22. 6.2026...

**ప్రజా జ్యోతి బోధన్ జూన్.19.... నిజామాబాద్** జిల్లా బోధన్ పట్టణంలో వార్డు సభ్యులు, (కౌన్సిలర్లు) పురపాలక సంఘం బోధన్, వారికి ఇందుమూలంగా తమతో విన్నవించునది ఏమనగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు బోధన్ పట్టణ ప్రజలకు విజ్ఞప్తి తెలంగాణ రాష్ట్ర ఆసరా పెన్షన్ పథకం లోని భాగంగా వృద్ధాప్య పెన్షన్, వికలాంగుల పెన్షన్, వితంతు పెన్షన్, ఒంటరి మహిళ పెన్షన్ మరియు బీడీ పెన్షన్ల లబ్ధిదారుల యొక్క ఫోటో క్యాప్చరింగ్ కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించడం జరుగుతుంది. అందులకు తేదీ 22- 06-2026 సోమవారం రోజున సాయంత్రం 5-00 గంటల వరకు ప్రతి ఒక్క పెన్షన్ పొందుతున్న వారు మీ యొక్క లైవ్ ఫోటో క్యాప్చరింగ్ మీ యొక్క వార్డు ఆఫీసర్లు, లేదా ఆర్పీలు లేదా మున్సిపల్ కార్యాలయంలో తప్పనిసరిగా చేయించుకోవాలి. అయితే తుది గడువులోపు ఆసరా పింఛన్ పొందుతున్న వారు లైవ్ ఫోటో క్యాప్చరింగ్ చేసుకొని వారి ఆసరా పెన్షన్ల పంపిణీ నిలిపివేయబడును అని తెలిపినారు. కావున ప్రతి ఒక్క ఆసరా పెన్షన్ దారులు తప్పనిసరిగా ఈనెల 22వ తేదీ లోపల ఫోటో క్యాప్చరింగ్ చేయించుకోగలరని కోరుచున్నాము. కావున పైన తెలిపిన నిర్ణీత గడువు లోపు గౌరవ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ మరియు వార్డు సభ్యులు, (కౌన్సిలర్లు) మీ యొక్క వార్డుకు సంబంధించిన తెలంగాణ రాష్ట్ర ఆసరా పెన్షన్ పథకంలోని భాగంగా వృద్ధాప్య పెన్షన్, వికలాంగుల పెన్షన్, వితంతు పెన్షన్, ఒంటరి మహిళ పెన్షన్ మరియు బీడీ పెన్షన్ల లబ్ధిదారుల యొక్క ఫోటో క్యాప్చరింగ్ చేయించి విజయవంతం చేయుటకు సహకరించవలసిందిగా కోరడమైనది.

## మల్లారంలో ముగిసిన క్రికెట్ టోర్నీ: విజేతగా గోటుముక్ల



**ప్రజా జ్యోతి నందిపేట్.** ?నందిపేట మండలం మల్లారం గ్రామంలో నిర్వహించిన అండర్-19 క్రికెట్ టోర్నమెంట్ శుక్రవారం ఘనంగా ముగిసింది. ఎంతో ఉత్కంఠ భరితంగా సాగిన ఫైనల్ మ్యాచ్‌లో గోటుముక్ల గ్రామ జట్టు అద్భుత ప్రదర్శన కనబరిచి విన్నర్‌గా నిలవగా, ఆతిథ్య మల్లారం జట్టు రన్నరప్‌గా సరిపెట్టుకుంది. అనంతరం జరిగిన బహుమతి ప్రదానోత్సవంలో గెలుపొందిన జట్లకు ఉప సర్పంచ్ మహీముద్ బహుమతులు అందజేసి అభినందించారు. యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఆయన సూచించారు. క్రీడాభిమానులు మ్యాచ్‌ను ఉత్సాహంగా తిలకించారు.

## బోధన్ దావత్ రెస్టారెంట్లో తనిఖీలు నిర్వహించిన ఫుడ్ ఫుడ్ ఇన్స్పెక్టర్. నవిత....



**ప్రజా జ్యోతి బోధన్. జూన్ 19....** నిజామా బాద్ జిల్లా బోధన్ పట్టణంలోని దావత్ రెస్టారెంట్ లో పరిశీలించిన ఫుడ్ ఇన్స్పెక్టర్ నవిత పలు రకాల వంటలను పరిశీలించారు అందులో చికెన్ బిర్యాని మరియు దుర్వాసన రావడంతో రెస్టారెంట్ యజమానిపై కఠినమైన చర్య తీసుకుంటానని ప్రతిరోజు ఎప్పటికప్పుడు ఫ్రెష్ గా చికెన్ తాజాగా బిర్యానీ అన్ని రకాల వంటలను తాజాగా ఉంచాలని ఆ రెస్టారెంట్ యొక్క యజమాని హెచ్చరించారు. గత మూడు రోజుల కింద వచ్చిన ఫిర్యాదు మేరకు ఈరోజు మధ్యాహ్నం దావత్ రెస్టారెంట్ ను ఫుడ్ ఇన్స్పెక్టర్ తనిఖీ చేయగా రెస్టారెంట్లో తిన్నవారికి ఫుడ్ పాయిజన్ కావడంతో రెస్టారెంట్ యజమాని పై బాగా సీరియస్ గా వార్నింగ్ ఇవ్వడం జరిగింది ఇక ముందు హోటల్లో ఎప్పటికప్పుడు తాజాగా ఉండాలని ఆమె రెస్టారెంట్ యజమానిపై మరి అక్కడ పనిచేస్తున్న సిబ్బందికి సీరియస్ గా చెప్పడం జరిగింది. మరొకసారి హోటల్లో తిన్న ప్రజలకు ఫుడ్పాయిజన్ అయితే రెస్టారెంట్ ను ను సీజ్ చేస్తామన్నారు.

## సిరికొండలో రేపు ఎస్ఐఆర్ పై రేపు బిఎల్ఓలకు శిక్షణ: తహసిల్దారు రవీందర్రావు



**సిరికొండ( ప్రజా జ్యోతి)జూన్ 19** సిరికొండ మండలంలో రాజకీయ పార్టీల అధ్యక్షులకు, బూత్ లెవెల్ ఏజెంట్లకు స్పెషల్ ఇంటెన్సు రివిజన్ శనివారం శిక్షణ ఇవ్వనున్నట్లు తహసిల్దార్ రవీందర్ రావు తెలిపారు ఉదయం 10 గంటలకు సిరికొండ రైతు వేదికలో శిక్షణ నిర్వహిస్తున్నట్లు చెప్పారు ఆయా పార్టీ బిఎల్వోలు తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన కోరారు

## ఘనంగా మహాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు





**ప్రజాజ్యోతి, ఏర్గట్ల:** మండల కేంద్రంలో గ్రామ అభివృద్ధి కమిటి ఆధ్వర్యంలో ప్రతి ఏటా అనవాయితీగా నిర్వహిస్తున్న గ్రామ దేవతల పూజా కార్యక్రమాలలో భాగంగా శ్రీ మహాలక్ష్మి అమ్మవారి పూజా వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామం సుభిక్షంగా ఉండాలని, కరువు కాటకాలు, అనారోగ్యాలు దరిచేరకుండా విస్తారంగా వర్షాలు కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండాలని వాయిద్యాలతో ఊరేగింపుగా వెళ్ళి అమ్మవారి ఆలయానికి వెళ్ళి నైవేద్యం సమర్పించి పద్మశాలి ఆడపడుచులు ఒడి బియ్యం పోసి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు, ఉపాధ్యక్షుడు, క్యాషియర్, గ్రామ కమిటీ లోని అన్ని కులాల పెద్ద మనుషులు పాల్గొన్నారు.

## మాయాపూర్ గ్రామపంచాయతీ నూతన భవనానికి భూమిపూజ.



**(?ప్రజాజ్యోతి, నందిపేట):** నందిపేట మండలం మాయాపూర్ గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులకు శుక్రవారం ఘనంగా భూమిపూజ జరిగింది. గ్రామ సర్పంచ్ బ్యాగరి జీవన్, జి పి పాలక వర్గం , అధికారుల సమక్షంలో ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ?ఈ సందర్భంగా సర్పంచ్ బ్యాగరి జీవన్ మాట్లాడుతూ.. గ్రామానికి నూతన పంచాయతీ భవనం అందుబాటులోకి వస్తే పాలనా వ్యవహారాలు మరింత సులభతరం అవుతాయన్నారు. ఎన్నికల సమయంలో తాను ఇచ్చిన హామీ మేరకు, ఈ నూతన గ్రామపంచాయతీ భవనం మంజూరయ్యేలా సహకరించిన ప్రజాప్రతినిధులకు, అధికారులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామాభివృద్ధి అనేది కేవలం ఏ ఒక్కరితోనో సాధ్యం కాదని, ప్రజలందరూ సమిష్టిగా అడుగులేస్తేనే మాయాపూర్ ఆదర్శ గ్రామంగా రూపుదిద్దుకుంటుందని ఆయన పిలుపునిచ్చారు.
?ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కడారి విష్ణువర్ధన్, డీఈ కిషన్ నాయక్, ఏఈ రాజ్‌కుమార్, గ్రామ కార్యదర్శి వెంకటేష్, వార్డు సభ్యులు, వివిధ మహిళా సంఘాల ప్రతినిధులు, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు .

## మహిళా సంఘం స్థలం కబ్జా యత్నం.

చపిల్లర్లను కూల్చివేసిన మహిళలు



**(ప్రజాజ్యోతి, నందిపేట):** నందిపేట మండల కేంద్రంలో మహిళా సంఘానికి చెందిన స్థలాన్ని ప్రక్కన గల ఆలయ కమిటీ ఆక్రమించుకోవడానికి ప్రయత్నించారంటూ ఆరోపిస్తూ శుక్రవారం మహిళలంతా కలిసి బస్టాండ్ ఎదురుగా పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. మండల కేంద్రంలోని బిఎస్ఎన్ఎల్ ఆఫీసు పక్కన మహిళా సంఘం భవన స్థలం పక్కనే ఉన్న బ్రహ్మంగారి ఆలయానికి సంబంధించిన నిర్వాహకులు రాత్రికి రాత్రే ఈ స్థలంలో అక్రమంగా పిల్లర్లను నిర్మించారని ఆగ్రహం వ్యక్తం చేసిన మహిళలు గ్రామపంచాయతీ సర్పంచ్, సెక్రటరీలకు ఫిర్యాదు చేశారు. అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందించకపోవడంతో, బస్టాండ్ ఎదురుగా నిరసన తెలిపి, అనంతరం మహిళా సంఘ భవన ఆవరణలో అక్రమంగా కట్టిన పిల్లర్లను మహిళలే స్వయంగా కూల్చివేశారు.
30 ఏండ్ల శ్రమ.... ఈ సందర్భంగా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఎర్రం పద్మ మాట్లాడుతూ.. గత 30 సంవత్సరాలుగా మహిళలంతా రూ.30 చొప్పున పొదుపు చేసుకుంటూ ఎన్నో బాధలు భరించి ఈ భవనాన్ని కాపాడుకుంటున్నామని అన్నారు.మండల కేంద్రంలోని 7 సంఘాలకు చెందిన దాదాపు 3,000 మంది మహిళలకు ఈ ఒక్క భవనమే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస సదుపాయాలు లేని చిన్న స్థలాన్ని కూడా ఆలయ కమిటీ వారు ఆక్రమించుకోవడం ఎంతవరకు సమంజసమని ఆమె ప్రశ్నించారు. గత నెల రోజులుగా అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకోకపోవడం వల్లే తాము ఈ చర్యకు పూనుకోవాల్సి వచ్చిందని ఆమె స్పష్టం చేశారు.

# రికార్డ్ అసిస్టెంట్లకు రెగ్యులర్ ఇంక్రిమెంట్లు మంజూరు



**రామారెడ్డి జూన్ 19 (ప్రజాజ్యోతి)** తెలంగాణ ప్రభుత్వానికి రాష్ట్ర రికార్డు అసిస్టెంట్ అసోసియేషన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరిగింది.తెలంగాణ రాష్ట్రంలోని వీఆర్ఏలుగా పనిచేసి, అనంతరం రికార్డు అసిస్టెంట్, ఆఫీస్ సబార్డినేట్,వాచ్ మెన్ కేడర్లలో విలీనం చేయబడిన ఉద్యోగులకు సంబంధించి చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రొబేషన్ డిక్లరేషన్,వార్షిక ఇంక్రిమెంట్లు, సీనియారిటీ ఫిక్సేషన్ అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేయడం పట్ల తెలంగాణ రాష్ట్ర రికార్డు అసిస్టెంట్ అసోసియేషన్ హర్షం వ్యక్తం చేయడం జరిగింది. ఈ అంశాల పరిష్కారం కోసం తెలంగాణ రాష్ట్ర రికార్డు అసిస్టెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మెట్టు రవీందర్ నాయకత్వంలో గత అనేక నెలలుగా సీసీఎల్ఏ, రెవెన్యూ శాఖ, ఆర్థిక శాఖ మరియు ప్రభుత్వ ఉన్నతాధికారుల వద్ద నిరంతరం విజ్ఞప్తులు, ప్రాతినిధ్యాలు చేయడం జరిగింది. రాష్ట్రంలోని అన్ని జిల్లాల రికార్డు అసిస్టెంట్ల సహకారంతో ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయమైన హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేయడం జరిగింది. ఈ క్రమంలో ప్రభుత్వం వీఆర్ఏల నుండి రికార్డు అసిస్టెంట్లు, ఆఫీస్ సబార్డినేట్లు, చైన్‌మెన్‌లుగా నియమితులైన ఉద్యోగులను అన్ని విధాలుగా రెగ్యులర్ ఉద్యోగులుగా పరిగణిస్తూ, వారి ప్రొబేషన్ ప్రకటించడం, వార్షిక ఇంక్రిమెంట్లు మంజూరు చేయడం మరియు సీనియారిటీ ఫిక్సేషన్ చేపట్టాలని స్పష్టమైన క్లారిఫికేషన్ ఇవ్వడం ఎంతో సంతోషకరమైన విషయం. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రికార్డు అసిస్టెంట్ అసోసియేషన్ తరఫున రాష్ట్ర ముఖ్యమంత్రి కి, రెవెన్యూ శాఖ మంత్రి కి, ఆర్థిక శాఖ అధికారులకు, సీసీఎల్ఏ అధికారులకు మరియు ఈ అంశం పరిష్కారానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ రికార్డు అసిస్టెంట్, ఆఫీస్ సబార్డినేట్ మరియు చైన్‌మెన్ ఉద్యోగుల హక్కుల సాధనలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని, ఇకపై ఉత్తర్వుల అమలుకు సంబంధించి కూడా అసోసియేషన్ పర్యవేక్షణ కొనసాగిస్తుందని రాష్ట్ర అధ్యక్షులు మెట్టు రవీందర్ తెలిపారు.

# యూరియా యాప్ రద్దు చేయాలి

## దుర్గంలో రైతుల ధర్నా.. ఏఈవోకు వినతిపత్రం అందజేత



**గాంధారి, జూన్ 19(ప్రజాజ్యోతి)** యూరియా పంపిణీ కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న యూరియా యాప్‌ను వెంటనే రద్దు చేసి, గతంలో మాదిరిగా రైతులకు నేరుగా యూరియా అందించాలని కోరుతూ గాంధారి మండలం దుర్గం గ్రామ రైతులు శుక్రవారం రైతు వేదిక ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈవో)కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనప్పటికీ యూరియా అందుబాటులో లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూరియా యాప్ గ్రామీణ రైతులకు భారంగా మారిందని, చాలా మంది రైతుల వద్ద స్మార్ట్‌ఫోన్లు లేకపోవడంతో పాటు నెట్‌వర్క్ సమస్యల కారణంగా యాప్ ద్వారా నమోదు చేయడం సాధ్యం కావడం లేదని తెలిపారు. ఓటీపీలు రాకపోవడం, సర్వర్ సమస్యలతో అర్హులైన రైతులకు సమయానికి యూరియా అందడం లేదన్నారు.పంటలకు యూరియా అత్యవసరమైన సమయంలో సరఫరా లేకపోవడంతో వ్యవసాయ పనులు దెబ్బతింటున్నాయని, బ్లాక్‌మార్కెట్‌లో అధిక ధరలకు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి నెలకొందని ఆరోపించారు. రైతుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.రైతుల ప్రధాన డిమాండ్లలో యూరియా యాప్‌ను రద్దు చేయడం, పీఏసీఎస్ సొసైటీలు మరియు ఎరువుల డీలర్ల ద్వారా నేరుగా యూరియా పంపిణీ చేపట్టడం, గ్రామాల్లో డిమాండ్‌కు అనుగుణంగా నిల్వలు అందుబాటులో ఉంచడం, బ్లాక్‌మార్కెట్ దందాపై కఠిన చర్యలు తీసుకోవలన్నారు .రైతుల సమస్యలు పరిష్కరించకపోతే మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రం వరకు ఆందోళనలను ఉధృతం చేస్తామని రైతు సంఘం నాయకులు హెచ్చరించారు.ఈ ధర్నాకు పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సతీష్, జిల్లా ఉపాధ్యక్షుడు మోజీరామ్ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు గంగారాం, పెద్దసాయిలు, శంకర్, రాగ్య నాయక్, లక్ష్మణ్, సంబాజీతో పాటు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# మోగిన బడిగంట ప్రహరీ గోడతో విద్యార్థులకు చింత

## భూంపల్లి జెడ్పీ హైస్కూల్‌కు మరోసారి నిరాశ..!

## ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు మంజూరు చేయకపోవడంపై గ్రామస్తుల ఆగ్రహం





**సదాశివనగర్, జూన్ 19 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం భూంపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మాణం కోసం ఇప్పటికీ నిధులు మంజూరు కాకపోవడంతో గ్రామస్తులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల ప్రహరీ గోడ కూలిపోయి చాలా కాలం గడిచినా, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా సమస్యకు శాశ్వత పరిష్కారం లభించలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామంలో ఉన్న ఈ ప్రభుత్వ పాఠశాలలో వందలాది మంది విద్యార్థులు చదువుతున్నప్పటికీపాఠశాలకు రక్షణ కల్పించే ప్రహరీ గోడ లేకపోవడంతో విద్యార్థుల భద్రత ప్రశ్నార్థకంగా మారిందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రహరీ గోడ లేకపోవడంతో పిల్లలకు ఏకాగ్రత లోపించడం బయటి శబ్దాలు పరిసరాల వల్ల చదువుకు ఆటంకాలు కలవడం భద్రతపై ఆటంకాలు కలిగే అవకాశాలు ఉన్నందున పాఠశాల లోపలికి ఆవులు, గేదెలు, మేకలు వంటి పశువులు పాఠశాల ఆవరణలోకి స్వేచ్ఛగా ప్రవేశిస్తున్నాయని, అలాగే వర్షాకాలంలో విషసర్పాలు, ఇతర విషపురుగులు కూడా పాఠశాల ప్రాంగణంలోకి వచ్చే ప్రమాదం ఉందని తల్లిదండ్రులకు భయాందోళనలకు గురవుతున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, గ్రామస్థులు పలుమార్లు సంబంధిత అధికారులను, స్థానిక ప్రజాప్రతినిధులను కలిసి ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా ప్రతినిధులు ఇప్పటివరకు నిధుల మంజూరుపై ఎలాంటి స్పష్టత లేకపోవడం పట్ల గ్రామస్థులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

ఇటీవల నియోజకవర్గంలోని పలు గ్రామాల ప్రభుత్వ పాఠశాలలకు అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేసినప్పటికీ, భూంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మాత్రం విస్మరించారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. తమ గ్రామ పాఠశాలకు కూడా అదే స్థాయిలో ప్రాధాన్యత ఇచ్చి అవసరమైన నిధుల మంజూరులో జాఫర్ ఎందుకు అంటున్నారు. ప్రస్తుతం ప్రహరీ గోడ లేకపోవడం వల్ల విద్యార్థులు భయాందోళనల మధ్య విద్యను అభ్యసించాల్సిన పరిస్థితి నెలకొందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని తక్షణమే ప్రహరీ గోడ నిర్మాణ పనులను ప్రారంభించాలని కోరుతున్నారు.




గ్రామ అభివృద్ధి, ప్రభుత్వ పాఠశాలల బలోపేతం గురించి తరచూ హామీలు ఇస్తున్న ప్రజాప్రతినిధులు, భూంపల్లి జెడ్పీ హైస్కూల్ సమస్యను కూడా అత్యవసరంగా పరిగణించి నిధులు మంజూరు చేయాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. పాఠశాల అభివృద్ధి పనులు ఆలస్యం కాకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# ముఖ్యమంత్రి చేతుల మీదుగగాబాలుర బీబీపేట పాఠశాల ప్రధానోపాధ్యాయునికి ఎక్సలెన్స్ ప్రశంస మాత్రం ప్రదానం




**బీబీపేట్ ప్రజా గ్యోతి జూన్ 19** హైదరాబాద్‌లోని ఎల్.బి. స్టేడియంలో శుక్రవారం నిర్వహించిన విద్యార్థుల ఎంటైటిల్‌మెంట్ కిట్ల పంపిణీ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఏ. రేవంత్ రెడ్డి బీబీపేట్ బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ) ప్రధానోపాధ్యాయులు శ్రీ ములా రవీంద్ర రెడ్డి ని " సర్టిఫికెట్ ఆఫ్ ఎక్సలెన్స్ ఆదర్శప్రాయమైన సేవ పురస్కారంతో సత్కరించారు. విద్యారంగంలో విశిష్ట సేవలు, సమర్థవంతమైన నాయకత్వం, విద్యార్థుల సమగ్రాభివృద్ధికి చేసిన కృషి, పాఠశాల అభివృద్ధిలో చూపిన అంకితభావాన్ని గుర్తిస్తూ ఈ పురస్కారం ప్రదానం చేశారు. ముఖ్యంగా పాఠశాల విద్యా ప్రమాణాల పెంపు, విద్యార్థుల సంక్షేమం మరియు ఇటీవల ఎస్ఎస్‌సీ ఫలితాల్లో సాధించిన అత్యుత్తమ విజయాలకు గుర్తింపుగా ఈ సత్కారం లభించింది.

# ఐకేపీ కార్యక్రమాల లక్ష్యాల సాధనపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

-- డీఆర్డీఓ దామోదర్ రెడ్డి





**గాంధారి, జూన్ 19 (ప్రజాజ్యోతి)** గాంధారి మండల కేంద్రంలో శుక్రవారం డీఆర్డీఓ దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏపీఎం ప్రసన్న కుమార్, సీసీలు, ఎస్ఎన్ఆర్ఎం కిరణ్ కుమార్, ఎస్ఎన్ మేనేజర్ నవీన్, అకౌంటెంట్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా డీఆర్డీఓ మాట్లాడుతూ బ్యాంకు రుణాలకు సంబంధించి సంఘాలకు నిర్దేశించిన నెలవారీ లక్ష్యాలను 100 శాతం పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే రుణాల రికవరీ కూడా శాతం వందకు చేరుకునేలా కృషి చేయాలని తెలిపారు. స్త్రీనిధి కార్యక్రమంలోనూ లక్ష్యాలు, రికవరీ పూర్తి స్థాయిలో ఉండేలా సీసీలు పనిచేయాలని ఆదేశించారు.సంఘ సమావేశాలు క్రమం తప్పకుండా నిర్వహించి, పుస్తక నిర్వహణను సక్రమంగా చేపట్టాలని సూచించారు. గ్రామ సంఘాల సమావేశాలు నిరంతరం నిర్వహించడంతో పాటు సంబంధిత రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, ప్రతి గ్రామ సంఘ సమావేశానికి సంబంధిత సీసీ తప్పనిసరిగా హాజరు కావాలని పేర్కొన్నారు.పాఠశాల యూనిఫాంల కుట్టింపుల కోసం అవసరమైన టైలర్లను ముందస్తుగా సిద్ధంగా ఉంచాలని సూచించారు. స్కూల్ యూనిఫాంల పంపిణీకి సంబంధించి బాలురు, బాలికల వివరాలను పాఠశాల వారీగా నమోదు చేసి రికార్డులు నిర్వహించాలని తెలిపారు.నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్ కింద అర్హులైన ప్రతి కుటుంబం దరఖాస్తు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఐకేపీకి సంబంధించిన అన్ని కార్యక్రమాల్లో శాతం వంద లక్ష్య సాధనకు సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని డీఆర్డీఓ దామోదర్ రెడ్డి పేర్కొన్నారు.

# అంగన్వాడి చిన్నారులకు ప్లేట్ల పంపిణీ



**రామారెడ్డి జూన్ 19 (ప్రజాజ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రంలో డాక్టర్ లింబాద్రి మనవడు అన్విక్ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు ఉపయోగపడేలా ప్లేట్లను పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్ చేతుల మీదుగా ప్లేట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. చిన్నారులతో కలిసి జన్మదినాన్ని ఆనందంగా జరుపుకోవడంతో పాటు వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నవీన్, వార్డు సభ్యులు, అంగన్వాడి సిబ్బంది, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు. చిన్నారుల సంక్షేమానికి ఇలాంటి సేవా కార్యక్రమాలు ఆదర్శంగా నిలుస్తాయని పలువురు అభిప్రాయపడ్డారు.

# గాంధారి పోలీస్ స్టేషన్‌లో జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆకస్మిక తనిఖీ

పెండింగ్ కేసుల ఆరా.. నేరాల నియంత్రణకు కీలక ఆదేశాలు





**గాంధారి, జూన్ 19(ప్రజాజ్యోతి)** జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర శుక్రవారం గాంధారి పోలీస్ స్టేషన్‌లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్ రికార్డులు, పెండింగ్ కేసులు, శాంతిభద్రతల పరిస్థితిని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.కేసుల దర్యాప్తులో శాస్త్రీయ ఆధారాలను సేకరిస్తూ నాణ్యత పెంచాలని, నిందితులకు త్వరితగతిన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆస్తి నేరాలు, దొంగతనాల నివారణకు రాత్రి గస్తీని ముమ్మరం చేయాలని సూచించారు.రద్దీ ప్రాంతాలు, ప్రధాన కూడళ్లలో విజిబుల్ పోలీసింగ్ కొనసాగించి ప్రజల్లో భద్రతా భావన పెంపొందించాలని తెలిపారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని లోతట్టు ప్రాంతాలు, ప్రమాదకర వాగుల వద్ద ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు.పేకాట, ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్ వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, డ్రగ్స్ నిర్మూలనకు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. సైబర్ నేరాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎస్పీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సదాశివనగర్ సీఐ సంతోష్ కుమార్, గాంధారి ఎస్ఐ మహేందర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వృద్ధుడు అదృశ్యం.. కేసు నమోదు



**గాంధారి, జూన్ 19 (ప్రజాజ్యోతి)** గాంధారి మండలం గుర్జాల్ గ్రామానికి చెందిన మంగలరాం పోషయ్య (60) అదృశ్యమైనట్లు గాంధారి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఎస్ఐ మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. పోషయ్య ఈ నెల 16న ఇంటి నుంచి బీడీలు తీసుకుని వస్తానని చెప్పి బయటకు వెళ్లాడు. అయితే అప్పటి నుంచి ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు.పలు ప్రాంతాల్లో గాలించినప్పటికీ ఆచూకీ లభించకపోవడంతో శుక్రవారం ఆయన కుమారుడు సతీష్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ మహేందర్ తెలిపారు.

# డిజిటల్ యాప్ తో రైతుకు లేదు చింత..!

## ఫెర్టిలైజర్ యాప్ పై అవగాహన

## ఏవో భాను శ్రీ

**రామారెడ్డి జూన్ 19 (ప్రజాజ్యోతి)** ?రామారెడ్డి రైతు వేదికలో ఫెర్టిలైజర్ యాప్ పై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ?రైతులకు ఎరువుల ఇబ్బందులు కలగకుండా డిజిటల్ బుకింగ్ యాప్ కార్యక్రమంలో ప్రత్యేక అతిథిగా ?హాజరైన సర్పంచ్ బండి ప్రవీణ్, ఏఓ భానుశ్రీ ,ఏఈఓ రాకేష్.

**రైతులకు సకాలంలో పారదర్శకంగా..!**

రసాయనిక ఎరువులను అందించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఫెర్టిలైజర్ మొబైల్ యాప్ పై రామారెడ్డి మండల కేంద్రంలోని రైతు వేదిక వేదికగా శుక్రవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వానాకాలం సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రైతులకు ఎరువుల కొనుగోలులో డిజిటల్ విధానంపై అవగాహన కల్పించేందుకు ఈ సదస్సును ఏర్పాటు చేశారు.

?ఈ సందర్భంగా ఉప సర్పంచ్ నవీన్, మండల వ్యవసాయ అధికారి భానుశ్రీ, రామారెడ్డి క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి మినుకుల రాకేష్ ఆధ్వర్యంలో రైతులకు యాప్ పనితీరుపై ప్రత్యక్ష ప్రదర్శన ఇవ్వబడింది.

**సాంకేతికతతోనే ఎరువుల ఇబ్బందులకు చెక్..!**

కార్యక్రమంలో సర్పంచ్ బండి ప్రవీణ్ మాట్లాడుతూ..! రైతులు మారుతున్న కాలానికి అనుగుణంగా సరికొత్త సాంకేతికతను అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. గతంలో ఎరువుల కోసం దుకాణాల వద్ద గంటల తరబడి లైన్లలో నిలబడాల్సి వచ్చేదని,








ఇకపై ఈ యాప్ ద్వారా ఆ ఇబ్బందులు తప్పుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామంలోని రైతులందరికీ ఈ యాప్ చేరేల వార్డు సభ్యులు, వ్యవసాయ అధికారులు కృషి చేయాలన్నారు.

**యాప్ విశేషాలు..!**

**ఏఓ భానుశ్రీ ,ఏఈఓ రాకేష్...!**

?మండల వ్యవసాయ అధికారి భానుశ్రీ, క్లస్టర్ ఏఈఓ రాకేష్ కలిసి రైతులకు యాప్‌ను ఎలా ఉపయోగించాలో పూర్తి వివరాలను అందించారు.

?సులభమైన లాగిన్ రైతులు తమ మొబైల్ నంబర్ ద్వారా ఈ యాప్‌లో సులభంగా రిజిస్టర్ చేసుకోవచ్చు

?స్టాక్ లభ్యత తనిఖీ ఏ డీలర్ వద్ద లేదా ఏ ఏజెన్సీలో ఎంత ఎరువుల స్టాక్ అందుబాటులో ఉందో యాప్ ద్వారా లైవ్‌లో తెలుసుకోవచ్చు.

**ముందస్తు బుకింగ్..!**

రైతులకు కేటాయించిన భూమి విస్తీర్ణం, అర్హత ఆధారంగా తమకు కావలసిన ఎరువులను యాప్ ద్వారానే ముందస్తుగా బుక్ చేసుకునే సదుపాయం ఉంది.

**పారదర్శకత – బ్లాక్ మార్కెట్ నివారణ..!**

ఈ డిజిటల్ విధానం వల్ల ఎరువుల పంపిణీలో పారదర్శకత పెరుగుతుందని, బ్లాక్ మార్కెటింగ్ లేదా కృత్రిమ కొరతకు తావుండదని అధికారులు స్పష్టం చేశారు.?ఈ అవగాహన కార్యక్రమంలో క్లస్టర్ పరిధిలోని గ్రామ పాలన అధికారులు, స్థానిక వార్డు సభ్యులు,మరియు రామారెడ్డి క్లస్టర్ పరిధిలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

# కామారెడ్డి మండల ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన అధికారికి సన్మానం

**కామారెడ్డి రూరల్, జూన్ 19 (ప్రజా జ్యోతి):** కామారెడ్డి మండల నూతన ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన అధికారిని గర్గుల్ గ్రామ సర్పంచ్ చింతల దివ్య రవితేజ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన ఎంపీడీవోకు అభినందనలు తెలియజేస్తూ, మండలంలోని గ్రామాల అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి సమర్థవంతంగా సేవలు అందించాలని ఆకాంక్షించారు. అనంతరం గర్గుల్ గ్రామానికి సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలు, గ్రామ పంచాయతీ అవసరాలు, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పన, పారిశుద్ధ్యం, తాగునీరు, రహదారులు, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై ఎంపీడీవోతో చర్చించారు. గ్రామాభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలను అధికారులు సానుకూలంగా పరిశీలించి, ప్రభుత్వ నిబంధనల మేరకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గర్గుల్ గ్రామ పంచాయతీ సెక్రటరీ శోభా కూడా పాల్గొని నూతన ఎంపీడీవోకు శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామాభివృద్ధికి



అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తే ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు ప్రజలకు మరింత సమర్థవంతంగా చేరుతాయని ఈ సందర్భంగా వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ప్రతినిధులు, అధికారులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొని నూతన ఎంపీడీవోకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# కామారెడ్డి మండల ఎంపీడీఓగా హెప్సీబా రాణి పదవి బాధ్యతలు

## అభివృద్ధి, సంక్షేమ పథకాల సమర్థ అమలే లక్ష్యమని వెల్లడి

**కామారెడ్డి, రూరల్ జూన్ 19 (ప్రజా జ్యోతి):** కామారెడ్డి మండల నూతన మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ)గా హెప్సీబా రాణి శుక్రవారం అధికారికంగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. మండల కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆమె బాధ్యతలను చేపట్టి సంబంధిత అధికారులతో సమావేశమై మండలంలోని అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, గ్రామ పంచాయతీల పనితీరు, పెండింగ్ అభివృద్ధి పనులు, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ, ఉపాధి హామీ పనులు, గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా హెప్సిబ రాణి మాట్లాడుతూ, ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన పరిపాలన అందించడం తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హులైన లబ్ధిదారునికి చేరేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని చెప్పారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని



సూచించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయానికి వచ్చినప్పుడు వారికి ఇబ్బందులు కలగకుండా త్వరితగతిన సేవలు అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామాల వారీగా పర్యటించి స్థానిక సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. మండలంలోని గ్రామ పంచాయతీల అభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీటి సౌకర్యాలు, విద్య, ఆరోగ్యం, ఉపాధి హామీ పనులు, మహిళా సంఘాల బలోపేతం, గ్రామీణ మౌలిక వసతుల కల్పన వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని ఆమె వెల్లడించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థుల సహకారంతో మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ శాఖల అధికారులు, కార్యాలయ సిబ్బంది నూతన ఎంపీడీఓ హిప్సిబా రాణికి శుభాకాంక్షలు తెలియజేసి, పుష్పగుచ్ఛాలు అందించి సత్కరించారు. ఆమె నాయకత్వంలో మండల అభివృద్ధి మరింత వేగవంతం కావాలని ఆకాంక్షించారు. నూతన బాధ్యతలు స్వీకరించిన హెప్సిబ రాణికి పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, గ్రామస్థులు శుభాకాంక్షలు తెలియజేస్తూ, మండల అభివృద్ధికి ఆమె సమర్థవంతమైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.

## సామూహిక అక్షరాభ్యాసం

-- ఎంఈఓ ఆనంద్ రావు



**రామారెడ్డి జూన్ 19 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మండల కేంద్రంలోని గిద్ద గ్రామంలో ని ప్రీ పై మరి ఒకటో తరగతి విద్యార్థులకు శుక్రవారం పాఠశాలలో మండల విద్యాధికారి ఆనంద్ రావు చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయ సిబ్బంది. అంగన్వాడి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ బుకింగ్ పై రైతన్నలకు అవగాహన సదస్సు

మండల వ్యవసాయ అధికారి ప్రజాపతి





**సదాశివనగర్, జూన్ 19 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి రైతన్నలకు యూరియా బుకింగ్ యాప్ పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిందని మండల వ్యవసాయ శాఖ అధికారి ప్రజాపతి. ఒక ప్రకటనలో తెలిపారు. అడ్లూర్ ఎల్లారెడ్డి రైతు వేదికలలో యూరియా బుకింగ్ విధానం పై అ రైతన్నలకు అవగాహన కల్పించారు. అలాగే రైతులకు వరి సన్నారకాలు దొడ్డు రకాలు పంట దిగుబడిపై రైతులకు వివరించారు. అడ్లూర్ ఎల్లారెడ్డి సొసైటీలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తల తో పశువులకు అవసరమయ్యే గడ్డి రకాల గురించి పాడి పశువులపై పౌల్ట్రీ లపై రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ సదాశివరెడ్డి. గ్రామ సర్పంచ్ ఎల్ల నర్సింలు. ఉప సర్పంచ్ పయ్యావుల గంగాధర్. ఏ ఈ ఓ కళ్యాణి. గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన పశు గ్రాసాలు సాగు చేయాలి





**సదాశివనగర్, జూన్ 19 (ప్రజాజ్యోతి)** పశు గ్రాస పరిశోదన స్థానం, వ్యవసాయ పరిశోదన స్థానం రాజేంద్రనగర్ , వారి ఆధ్వర్యంలో నాణ్యమైన పశు గ్రాసాల సాగు విధానం పై అడ్లుర్ ఎల్లారెడ్డి లో పిఏసిఎస్ ఆధ్వర్యంలో అవగాహన మరియు శిక్షణ ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమానికి అధ్యక్షతన చైర్మన్ మర్రి సదాశివ రెడ్డి, ముఖ్య ఆతిథులు ,డా. జె అరుణ కుమారి గారు, శాస్త్రవేత్తలు డా. ఎస్. శ్రీనివాస్ రావు గారు, డా. డి. పద్మజ గారు, సేవా స్ఫూర్తి ఫౌండేషన్ హైదరాబాద్ ప్రాజెక్ట్ మేనేజర్ రత్నాకర్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ మేలైన పశు గ్రాసాలు యాఖీవీ115-5 మొక్కజొన్న రకం సజ్జ రకాలు యాఖీదీ15-8,యాఖీదీ15-4,యాఖీదీ-18ఏ బొబ్బెర రకం విజయ హైబ్రిడ్ రకాలు ఎంపిక చేసుకొని సాగు చేయాలని సూచించారు, ఏక వార్షిక రకాలు, పలు దఫాలు కోసే రకాలు, పప్పు దినుసులు పంటలు, సాగుచేయడం ద్వారా మంచి ఆదాయం సంవత్సరం పొడవునా పొందుతారని సూచించారు. ఈ సందర్భంగా షెడ్యూల్డ్ కులాల రైతులకు బ్యాటరీ పంపులు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎడ్ల నర్సింలు, ఉప సర్పంచ్ గంగాధర్ , సొసైటీ డైరెక్టర్ బక్కన్న గారి భాస్కర్, ఎఇఓ,భూపతి, శ్రీనివాస్ రెడ్డి, ప్రసాద్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మక్‌పల్లి గ్రామంలో అంగన్వాడీ భవన నిర్మాణానికి భూమిపూజ

**చిన్నారుల ఉజ్వల భవిష్యత్తుకు మరో ముందడుగు**

**ఆధునిక వసతులతో అంగన్వాడీ భవనం నిర్మాణానికి శ్రీకారం**

**గ్రామాభివృద్ధికి ప్రజాప్రతినిధులు, గ్రామస్థుల అంకితభావం**



**కామారెడ్డి, రూరల్ జూన్ 19 (ప్రజా జ్యోతి):** కామారెడ్డి మండలం తిమ్మక్‌పల్లి గ్రామంలో ఎంతోకాలంగా గ్రామ ప్రజలు ఎదురుచూస్తున్న అంగన్వాడీ భవన నిర్మాణానికి శుక్రవారం ఘనంగా భూమిపూజ నిర్వహించారు. చిన్నారులకు సురక్షితమైన, విశాలమైన, అన్ని మౌలిక వసతులు కలిగిన అంగన్వాడీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో ఈ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. వేద మంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించి నిర్మాణ పనులను ప్రారంభించారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గుర్రాల లక్ష్మి మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధిలో విద్య, ఆరోగ్యం, మహిళా--శిశు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. అంగన్వాడీ కేంద్రం అనేది కేవలం పిల్లలు ఉండే ప్రదేశం మాత్రమే కాకుండా వారి శారీరక, మానసిక, మేధో వికాసానికి తొలి పాఠశాల అని పేర్కొన్నారు. ప్రభుత్వం చిన్నారుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలు గ్రామస్థులకు పూర్తిస్థాయిలో అందేలా గ్రామపంచాయతీ కృషి చేస్తోందని చెప్పారు. అంగన్వాడీ భవనం నిర్మాణం పూర్తయిన తర్వాత చిన్నారులకు విశాలమైన తరగతి గదులు, పరిశుభ్రమైన వాతావరణం, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు, ఆటవస్తువులు, పోషకాహార పంపిణీకి అనువైన వసతులు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. చిన్నారులు సంతోషంగా విద్యను అభ్యసించే వాతావరణం కల్పించడం తమ ప్రధాన లక్ష్యమని అన్నారు. ఉప సర్పంచ్ గౌరె పరమేశ్వర్ మాట్లాడుతూ, గ్రామంలో ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని ప్రజల సహకారంతో విజయవంతంగా అమలు చేస్తున్నామని చెప్పారు. గ్రామ ప్రజలు కోరిన ప్రతి అవసరాన్ని దశలవారీగా నెరవేర్చేందుకు గ్రామపంచాయతీ కట్టుబడి ఉందన్నారు. అంగన్వాడీ భవనం నిర్మాణం పూర్తయిన తర్వాత గ్రామంలోని చిన్నారులకు ఎంతో మేలు జరుగుతుందని, తల్లిదండ్రులకు కూడా సౌకర్యవంతంగా ఉంటుందని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్ మాట్లాడుతూ, నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టి నిర్ణీత గడువులో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ--ప్రో నరేష్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు పనులు పారదర్శకంగా నిర్వహిస్తామని చెప్పారు. ఐకేపీ అధ్యక్షురాలు, ఐకేపీ సభ్యులు మాట్లాడుతూ గ్రామంలో మహిళా, శిశు సంక్షేమ కార్యక్రమాలకు ఈ భవనం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. అంగన్వాడీ ఉపాధ్యాయులు, సిబ్బంది కూడా భవనం నిర్మాణంతో చిన్నారులకు మరింత మెరుగైన సేవలు అందించే అవకాశం లభిస్తుందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, కుల పెద్ద మనుషులు, వివిధ సంఘాల ప్రతినిధులు, మహిళలు, యువకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని భూమిపూజ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు చేస్తున్న కృషిని గ్రామస్థులు అభినందించారు. కార్యక్రమం అనంతరం గ్రామ పెద్దలు మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాలుగా అద్దె భవనాలు లేదా తాత్కాలిక భవనాల్లో కొనసాగుతున్న అంగన్వాడీ కేంద్రానికి శాశ్వత భవనం నిర్మాణం ప్రారంభం కావడం సంతోషకర విషయమని అన్నారు. భవనం పూర్తయిన తర్వాత చిన్నారులకు నాణ్యమైన ప్రీ-ప్రైమరీ విద్య, పోషకాహారం, ఆరోగ్య సేవలు మరింత మెరుగ్గా అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.
గ్రామస్థులు మాట్లాడుతూ, గ్రామంలో అభివృద్ధి పనులు వరుసగా కొనసాగడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, అంగన్వాడీ భవన నిర్మాణం తిమ్మక్‌పల్లి గ్రామ చరిత్రలో మరో ముఖ్యమైన అభివృద్ధి ఘట్టంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రజల సహకారం, ప్రజాప్రతినిధుల కృషితో గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ భూమిపూజ కార్యక్రమం గ్రామంలో పండుగ వాతావరణాన్ని తీసుకొచ్చి, చిన్నారుల ఉజ్వల భవిష్యత్తుకు మరో బలమైన పునాదిగా నిలిచింది.

# క్యాసంపల్లి అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం

**విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ**

**చిన్నారుల విద్యాభ్యాసానికి శుభారంభం.**

**ప్రభుత్వ సంక్షేమ పథకాల సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ అడప శ్యామ్ పిలుపు**



**కామారెడ్డి, రూరల్ జూన్ 19 (ప్రజా జ్యోతి):** కామారెడ్డి మండలం క్యాసంపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారు. విద్యకు తొలి మెట్టుగా భావించే అక్షరాభ్యాసాన్ని చిన్నారులతో సంప్రదాయబద్ధంగా నిర్వహించి, అనంతరం విద్యార్థులకు ప్రభుత్వం అందజేస్తున్న ఉచిత యూనిఫాంలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం గ్రామంలో పండుగ వాతావరణాన్ని తలపించగా, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై చిన్నారులను ఆశీర్వదించారు.
కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ అడప శ్యామ్ చిన్నారులతో కలిసి అక్షరాభ్యాసం చేయించి వారి విద్యాభ్యాసానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "నేటి చిన్నారులే రేపటి భావి భారత పౌరులు. వారికి చిన్నప్పటి నుంచే నాణ్యమైన విద్య, మంచి విలువలు, క్రమశిక్షణ అలవడేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి కృషి చేయాలి. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలి. అంగన్వాడీ కేంద్రాలు పిల్లల శారీరక, మానసిక, విద్యా వికాసానికి ఎంతో దోహదపడుతున్నాయి" అని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ సెక్రెటరీ చంద్రకళ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు పిల్లలకు ప్రాథమిక విద్యతో పాటు పోషకాహారం, ఆరోగ్య పరిరక్షణ, వ్యక్తిత్వ వికాసానికి అవసరమైన సేవలను అందిస్తున్నాయని తెలిపారు. ప్రతి తల్లిదండ్రి తమ పిల్లలను క్రమం తప్పకుండా అంగన్వాడీ కేంద్రాలకు పంపించి ప్రభుత్వ సేవలను వినియోగించుకోవాలని కోరారు. అంగన్వాడీ ఉపాధ్యాయులు చిన్నారులతో అక్షరాభ్యాసం నిర్వహించి విద్య యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం చిన్నారులకు ఉచిత యూనిఫాంలను పంపిణీ చేయగా విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. కొత్త యూనిఫాంలతో చిన్నారులు ఉత్సాహంగా కనిపించగా, తల్లిదండ్రులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఆయాలు, విద్యార్థుల తల్లిదండ్రులు, అంగన్వాడీ చిన్నారులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.
కార్యక్రమం ముగింపులో చిన్నారుల ఉజ్వల భవిష్యత్తు కోసం అందరూ కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామస్థులు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు చిన్నారుల్లో విద్య పట్ల ఆసక్తిని పెంపొందించడంతో పాటు తల్లిదండ్రుల్లో విద్యపై అవగాహన పెంచుతున్నాయని అభిప్రాయపడ్డారు. అక్షరాభ్యాసం, యూనిఫాంల పంపిణీతో క్యాసంపల్లి అంగన్వాడీ కేంద్రం సందడిగా మారి, గ్రామంలో విద్యాభివృద్ధికి మరో ముందడుగుగా నిలిచిందని కొనియాడారు.

# గూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యా వేడుకలు

**అక్షరాభ్యాసం నిర్వహణ -- విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ**

**అంగన్వాడీ చిన్నారులకు యూనిఫాంల అందజేత**

**కామారెడ్డి, రూరల్ జూన్ 19 (ప్రజా జ్యోతి):** కామారెడ్డి మండలంలోని గూడెం గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నూతన విద్యా సంవత్సరాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో చేరిన చిన్నారులకు సంప్రదాయబద్ధంగా అక్షరాభ్యాసం చేయించి, వారి విద్యాభ్యాసానికి శుభారంభం పలికారు. అనంతరం ప్రభుత్వం అందజేస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. చిన్నారులు చదువుపై ఆసక్తి పెంపొందించుకొని ఉన్నత విద్యను అభ్యసించి గ్రామానికి, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు ఆకాంక్షించారు.
అదే రోజు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు ప్రభుత్వం అందజేస్తున్న యూనిఫాంలను పంపిణీ చేశారు. చిన్నారులు పరిశుభ్రత, క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తూ ఆరోగ్యంగా ఎదగాలని, ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాలు పిల్లల శారీరక, మానసిక వికాసానికి ఎంతో ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు.
ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ యాదగిరి గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలు అందుతున్నాయని తెలిపారు. గ్రామంలోని ప్రతి తల్లిదండ్రి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి విద్యాభివృద్ధికి సహకరించాలని కోరారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి సంగీత మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. చిన్నారులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై విద్యతో పాటు నైతిక విలువలను కూడా అలవర్చుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు పిల్లల్లో ఉన్న ప్రతిభను గుర్తించి వారిని ఉన్నత శిఖరాలకు చేర్చే బాధ్యతతో పనిచేయాలని అన్నారు.



పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ నూతన విద్యా సంవత్సరంలో ప్రతి విద్యార్థి నాణ్యమైన విద్యను పొందేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించామని తెలిపారు. విద్యార్థులలో చదువుపై ఆసక్తిని పెంపొందించే విధంగా పలు వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నామని, తల్లిదండ్రులు కూడా పిల్లల చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు.
కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో సాగగా, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసి వారి ఉజ్వల భవిష్యత్తును ఆకాంక్షించారు. గ్రామంలో విద్యాభివృద్ధికి ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమిష్టిగా కృషి చేయాలని ఈ సందర్భంగా పలువురు అభిప్రాయపడ్డారు.

# రాఘవపూర్‌లో విద్యా వికాసానికి మరో ముందడుగు

**ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ --**

**అంగన్వాడీ చిన్నారులకు యూనిఫాంల అందజేత**





**కామారెడ్డి, రూరల్ జూన్ 19 (ప్రజా జ్యోతి):** విద్యార్థుల విద్యాభ్యాసానికి అవసరమైన సౌకర్యాలు కల్పించడం, చిన్నారుల్లో విద్య పట్ల ఆసక్తిని పెంపొందించడం, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను గ్రామ స్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలనే లక్ష్యంతో కామారెడ్డి మండలం రాఘవపూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాల మరియు అంగన్వాడీ కేంద్రాల్లో ప్రత్యేక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలను పంపిణీ చేయడంతో పాటు అంగన్వాడీ కేంద్రాల్లో చదువుతున్న చిన్నారులకు నూతన యూనిఫాంలను అందజేశారు.
కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ఎడ్ల వీనిల నరేష్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, చిన్నారులకు యూనిఫాంలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాభివృద్ధికి విద్యే పునాది అని, ప్రతి విద్యార్థి నాణ్యమైన విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం విద్యార్థుల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.
ప్రాథమిక విద్య బలోపేతమైతేనే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొంటూ, గ్రామ పంచాయతీ తరఫున పాఠశాల అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ఎల్లప్పుడూ కృషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించేలా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమన్వయంతో పనిచేయాలని కోరారు.
అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు యూనిఫాంల పంపిణీ సందర్భంగా చిన్నారుల ఆరోగ్యం, పోషకాహారం, ప్రాథమిక విద్యపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని పేర్కొన్నారు. చిన్న వయస్సు నుంచే విద్యతో పాటు మంచి అలవాట్లు అలవర్చుకోవడం ద్వారా పిల్లలు భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండా అంగన్వాడీ కేంద్రాలకు పంపించి ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి మాధవి లత మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యా, సంక్షేమ కార్యక్రమాలు గ్రామంలోని ప్రతి అర్హ కుటుంబానికి చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విద్యార్థులకు అందించే పాఠ్యపుస్తకాలు వారి విద్యాభ్యాసానికి ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.
ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రావు ఉపాధ్యాయులు మాట్లాడుతూ, విద్యార్థులు ప్రతిరోజూ పాఠశాలకు హాజరై పాఠ్యపుస్తకాలను సమర్థవంతంగా వినియోగించుకుని మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. అంగన్వాడీ ఉపాధ్యాయులు చిన్నారుల ఆరోగ్యం, విద్య, పోషకాహారం విషయంలో తల్లిదండ్రులు మరింత శ్రద్ధ వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ నరేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి మాధవి లత, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, శ్రీనివాస్ రావు ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, పద్మ టీచర్ నవ్య ఆశా వర్కర్లు, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.
కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులు మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు తమ పిల్లలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. గ్రామంలో విద్యాభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి కృషి చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. రాఘవపూర్ గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఉత్సాహాన్ని నింపగా, ప్రభుత్వ పాఠశాలలు మరియు అంగన్వాడీ కేంద్రాల పట్ల మరింత విశ్వాసాన్ని పెంపొందించిందని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు. విద్యార్థుల విద్యా వికాసంతో పాటు చిన్నారుల సంక్షేమానికి చేపడుతున్న ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా నిరంతరం కొనసాగాలని గ్రామ ప్రజలు ఆకాంక్షించారు.

## యోగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## చింతల రామచంద్రారెడ్డి మాజీ ఎమ్మెల్యే

**హైదరాబాద్ :** జూన్ 21ను ప్రపంచ యోగా దినోత్సవంగా 178 దేశాల మద్దతుతో ఐక్యరాజ్యసమితి గుర్తించింది. తెలంగాణలో 2016 నుంచి అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. హైదరాబాద్లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో గత 7 సంవత్సరాలుగా యోగా కార్యక్రమాలు జరుగుతున్నాయని మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. యోగా దినోత్సవానికి ఒక రోజు ముందు (జూన్ 20) "కౌంట్డౌన్ వన్ డే" కార్యక్రమం నిర్వహిస్తున్నారు. హైదరాబాద్, సికింద్రాబాద్, రంగారెడ్డి జిల్లాల యోగా సంఘాల సహకారంతో కార్యక్రమం జరుగుతోంది. సుమారు 1 లక్ష మంది ఒకేసారి యోగా చేసేలా ఏర్పాట్లు చేశారు. పరేడ్ గ్రౌండ్స్ లో కార్యక్రమం ఉదయం 5 గంటలకు ప్రారంభమవుతుంది. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, బండారు దత్తాత్రేయ తదితర ప్రముఖులు హాజరవుతున్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు ముఖ్య అతిథిగా పాల్గొంటారు. ఇందిరా పార్క్లో కూడా యోగా దినోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. యోగా ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని నిర్వాహకులు పేర్కొన్నారు. షుగర్, బీపీ, ఒత్తిడి వంటి సమస్యలను నియంత్రించడంలో యోగా ఉపయోగపడుతుందని వివరించారు. సూర్యనమస్కారం, పద్మాసనం, వజ్రాసనం, సర్వాంగాసనం వంటి ఆసనాల ప్రాముఖ్యతను వివరించారు. ప్రాణాయామం, అనులోమ-విలోమం వంటి సాధనలను నేర్చుకోవాలని పిలుపునిచ్చారు. కాలుష్యం, జీవనశైలి కారణంగా పెరుగుతున్న ఆరోగ్య సమస్యలకు యోగా మంచి పరిష్కారమని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రోత్సాహంతో ప్రపంచవ్యాప్తంగా యోగా ప్రాచుర్యం పొందిందని పేర్కొన్నారు. రాజకీయాలు, కులాలు, మతాలకు అతీతంగా అందరూ యోగా సాధన చేయాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, కార్మికులు సహా ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. భాగ్యనగర ప్రజలు పెద్ద సంఖ్యలో ఉదయం 5 గంటలకు పరేడ్ గ్రౌండ్స్కు రావాలని కోరారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967